Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 | సంచిక : 168 | శనివారం | మే 2, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 168 | Saturday | 2 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మూడు నెలల్లో 81 శాతం పెరిగిన గ్యాస్ ధర

- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర శుక్రవారం ఒక్కసారిగా 993 రూపాయలు పెరిగింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు తర్వాత కేంద్రం వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ' నేను ముందే చెప్పాను. ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణం వేడి పుంజుకుంటుందని. ఈరోజు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర ఒక్కరోజులోనే 993 రూపాయలు పెరిగింది. ఒక్కరోజులో ఇది అతిపెద్ద పెరుగుదల. ఇది ఎన్నికల బిల్లు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు సిలిండర్ ధర రూ. 1,380కి పెరిగింది.

- మిగతా 2లో..

- ఆలయ శిఖర కళాశాల పై అనేక అనుమానాలు
- అధికారులు తప్పిదం పై వైసీపీ నేతల మండిపాటు
- అది ముమ్మాటికీ తప్పే అంటున్న వైసీపీ
- తడబాటుతో ఆలయ ఈవో..స్తభతి
- వైసీపీ ప్రశ్నలకు నీళ్లు నమిలిన ఆలయ బృందం
- స్వర్ణమా..సున్నమా పై సంకు చిత్వంలో స్థానికులు
- సత్య శోధనలో ఆగమ శాస్త్ర పండితులు

# గుబులు పుట్టిస్తున్న గుడి మల్లం ఆలయ వివాదం





ప్రజాభూమి ప్రతినిధి, ఏర్పేడు : వేల సంవత్సరాల చరిత్ర,ప్రపంచ మెదటి శివాలయం. ఆ పవిత్ర శివాలయం పరశురాముడు తపస్సు చేసి నిర్మించడం.ఆ ఆలయ నిర్వాహకులు గా పురావస్తు శాఖ,దేవాదాయ ధర్మాదాయ శాఖా అధికారులు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారు ఆలయ ధర్మకర్తలి మండలిగా ఉండటం ఆనవాయితి.ఇదంతా బాగుంది.ఆలయ శిఖర జీర్ణోద్ధరణ చేసి నూతన కళాశాలను ఏర్పాటు చేయడం ఇంకా బాగుంది.అయితే పాత కళశాలను తొలగింపు అనేదే ఇక్కడ ప్రధాన సమస్య గా మారింది. ఆ పాతవి స్వర్ణమా... సున్నమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజల, భక్తుల అభిప్రాయం ప్రజాభూమి బహిర్గతం చేసే ప్రయత్నం చేసింది.పురాతన ఆలయంలో ఆలయ శిఖరాలు సున్నంతోనే చేసారా అందులో స్వర్ణం లేదా అన్న విషయం ఆలయ కార్యనిర్వహణాధికారి కానీ, స్తభతి కానీ స్పష్టమైన సమాధానం చెప్పకపోవడం సర్వత్రా విమర్శలు కు దారి తీస్తోంది. దీనిపై వైసీపీ నేతలు చాలా ఘాటుగా స్పందిస్తూ ఆలయ అధికారుల,ప్రభుత్వ తీరుపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నారు వాటి వివరాలలోకి వెళితే...



వివరాలు 2లో..



## ఎపి, తెలంగాణల్లో మూడు రోజుల పాటు వర్షాలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఎపి, తెలంగాణలకు వాతావరణ శాఖ శుక్రవారం చల్లని కబురు చెప్పింది. ద్రోణి ప్రభావంతో ఎపి, తెలంగాణల్లోని పలు ప్రాంతాల్లో వచ్చే మూడు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బలమైన ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. మరోవైపు తెలంగాణ, ఏపీలో పలు జిల్లాల్లో ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరాయి. వడగాలులు ముప్పు కూడా పొంచి ఉందని, దీంతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

- మిగతా 2లో..

# కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం

### ఏపీకి పునర్ వైభవం తెచ్చేలా సుపరిపాలన

- డిసెంబరు నాటికి బందరు పోర్టు పూర్తయ్యేలా కృషి
- పోలవరంతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- విద్యావ్యవస్థలో సంస్కరణలతో పదో తరగతిలో మెరుగైన ఫలితాలు
- కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- మే డేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందించిన సీఎం



ప్రజాభూమి ప్రతినిధి,పామర్రు: కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తొలివిడతలో వివిధ నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 15 చోట్ల ఈ లేబర్ అడ్డాల నిర్మాణం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభకు హాజరైన సీఎం అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు.

అనంతరం ప్రజలను, కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. లేబర్ అడ్డాలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పని లేని రోజు ఈ కేంద్రాల్లో నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ ఇస్తామని వివరించారు. అత్యాధునిక పనిముట్లతో తొలిదశలో 15 నగరాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలుతో పాటు శ్రీసిటీతో పాటు అమరావతిలోనూ కొత్తగా ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.

2 పేజీలో..

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

### ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం
- సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్
- ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు
- స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

2లో



# శంషాబాద్ ఓఆర్ఆర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

### ఆరుగురి మృతి



- ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16 వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు - లారీని ఢీకొట్టి నుజ్జునుజ్జయిన కారు
- మృతుల్లో మహిళలు, చిన్నారులు
- మరొకరి పరిస్థితి విషమం.. ఆసుపత్రికి తరలింపు

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ వద్ద టర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వేగంగా వచ్చిన ఓ కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. టీఎస్ 23ఎఫ్ 2298 నెంబర్ కలిగిన మారుతి సుజుకీ వాగనార్ కారు పెద్దగోల్కొండ నుంచి శంషాబాద్ వెళుతోంది.

2 పేజీలో..

# కార్మిక వర్గానికి మోడీ మేడే గిఫ్ట్

### కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫైర్

బెంగళూరు : మేడే నాడు 19 కేజీల వాణిజ్య ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధర రూ. 993కి పెరిగింది. దీంతో ఈ సిలిండర్ ధర రూ. 3,071కి చేరింది. ఎన్నికల తర్వాత.. అదీ మేడే నాడే గ్యాస్ సిలిండర్ ధర కేంద్రం పెంచడాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫైర్ అయ్యారు. కార్మిక వర్గానికి మేడేనాడు మోడీ ఇచ్చిన గిఫ్ట్ అని ఆయన అభివర్ణించారు.

2 పేజీలో..





## వాణిజ్య సిలిండర్ పై ఏకంగా రూ.993 పెంపు

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ((19 కేజీలు) ధర భారీగా పెరిగింది. ఒక్క సిలిండర్ పై సగటున రూ.993 పెంచింది. పెంచిన ధరలు నేటి నుండి అమల్లోకి రానున్నాయని కేంద్రం వెల్లడించింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ (14కేజీలు ) ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదని కేంద్రం ప్రకటించింది.

2 పేజీలో..

# గుబులు పుట్టిస్తున్న గుడి మల్లం ఆలయ వివాదం

గుడిమల్లం కుంభాభిషేకం వివాదం రగులుతోంది... ప్రజా భూమి కథనంపై వైసీపీ ఘాటు విమర్శలు, ఈవో రామచంద్ర రెడ్డికి ఘాటు ప్రశ్నలు సంధించారు. తిరుపతి జిల్లా గుడిమల్లం దేవాలయంలో నిర్వహించిన కుంభాభిషేక కార్యక్రమంపై వెలువడిన ఆరోపణలు మరింత తీవ్రమవుతున్నాయి. ఈ నెల 26న ప్రజా భూమి పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిందేపల్లి మధుసూదన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఆలయ ఆచారాలు, ఆగమ శాస్త్ర నియమాలను పక్కనబెట్టి కార్యక్రమం నిర్వహించారనే అంశంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.

పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలయ పరిపాలన అధికారులను వివరణ కోరగా "కలశాలు తీసే సమయంలో తాము అక్కడ లేము" అని చెప్పడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. స్థపతిని ప్రశ్నించగా "అది కొట్టి తీసేశాం, అందులో ఏముందో తెలియదు" అని సమాధానం చెప్పి తప్పించుకోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పంచనామా గురించి అడిగితే "అది ఎండోమెంట్ శాఖ



చూసుకుంటుంది" అంటూ బాధ్యతను తప్పించుకోవడం అధికారుల వైఖరిని బహిర్గతం చేస్తోందని అన్నారు. పురాతన ఆలయాల విషయంలో కట్టుదిట్టమైన నియమాలు ఉండాల్సిన సమయంలో, విగ్రహాలు, కలశాల నిర్వహణలో ఇలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోవడం వెనుక ఎవరున్నారు అనే సందేహాలు తలెత్తుతున్నాయని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. సాధారణంగా తొడుగులు మార్చే సంప్రదాయాన్ని పక్కనబెట్టి పూర్తిగా నిర్మాణాలను తొలగించడం తీవ్ర అనుమానాలకు దారితీస్తోందని అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా మౌనం వహించడం పలు ప్రశ్నలకు దారితీస్తోందని విమర్శించారు. భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే అంశాల్లో ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, హై లెవల్ కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు. ఆలయ పరంపరలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, దీనిపై నిర్లక్ష్యం చూపితే ప్రజల్లో అనుమానాలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు.

## సంపాదకీయం

### అప్పులు తీర్చడమెలా..

# అన్న ఆలోచనేదీ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా .. అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టిస్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్లయినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందుకోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్లే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించు కోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్ధిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నరేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే..వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదారులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్యదేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహాదారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారు లను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ష బ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపాల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కేశవరావును పబ్లిక్ ఎఫైర్స్ సలహాదారుగా నియమించారు. మరో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని కూడా సలహాదారుగా నియమించారు. వీరంతా ఏం సలహాలు ఇస్తారు. తెలంగాణ గట్టెక్కడానికి ఏం చేస్తారన్నది ప్రశ్న. ఖజానాకు గండిపడుతుంటే కొత్తగా ఖర్చులు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుంది. దీనిని లోచించాలి. ఇలాంటి వారిని ప్రజల నెత్తిన రుద్దడం సరికాదు. ఖర్చులు తగ్గించడానికి అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించడం మంచిదేమో.

# కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం

అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కార్మికుడి కష్టం లాగే రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి పునర్వైభవాన్ని తీసుకు వస్తామని స్పష్టం చేశారు.

కూటమి ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన పేదల రుణం తీర్చుకునేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నామని అన్నారు. తెలుగు దేశం పార్టీ గుర్తులోనే నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు ఉన్నాయని.. పసుపు రంగు శుభసూచకమని ఆయన వివరించారు. కార్మికుల పిల్లలూ పరిశ్రమలు స్థాపించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు సీఎం తెలిపారు. కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుడి వివాహ ఖర్చుకు రూ.25 వేలు ఇస్తున్నామని.. కార్మికుడి కుమార్తెకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. వారికి సంతానం కలిగితే రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని అన్నారు. సాధారణ మరణానికి రూ.60 వేలు...అంత్యక్రియలకు రూ.20 వేలు అందిస్తామన్నారు. వివాదాల పరిష్కారానికి 4 కార్మిక కోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు.

**త్వరలో బందరు పోర్టు కార్యకలాపాలు**

ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ల పంపిణీని భారంగా చూడటం లేదని బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా అందిస్తున్నామని గడచిన 22 నెలల్లో రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రతీ నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నామని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో సంక్షేమం కోసం ఖర్చు చేయటం లేదన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా పోలవరం డయాఫ్రామ్ వాల్ దెబ్బతిందని ప్రస్తుతం వెయ్యి కోట్లతో నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని వివరించారు. 13 ఏళ్ల క్రితం నిర్మించిన పట్టిసీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా పంటలు వస్తున్నాయని తెలిపారు. బందరు పోర్టుకు 2014లో భూసేకరణ చేశామని..గత పాలకులు 2019లో టెండర్లు రద్దు చేసి గందరగోళం సృష్టించారని అన్నారు. ప్రస్తుతం బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్–మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. భారత్ మాలా పరియోజన కింద కేంద్రం రూ.574 కోట్లతో రోడ్లను విస్తరిస్తోందని అన్నారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు 2 లేన్ల నుంచి 6 లేన్లుగా నిర్మించటంతో పాటు బీచ్ రోడ్డును కూడా విస్తరిస్తున్నామని అన్నారు. విశాఖకు గూగుల్ లాంటి అతిపెద్ద పెట్టుబడి వచ్చిందని త్వరలో రిలయన్స్ కూడా 17 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు.

**గొడ్డలి పార్టీకి మానసిక సమస్యలు**

విపక్షంలో ఉన్నది వైసీపీ కాదని గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. నేర ప్రవృత్తిలో ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని అన్నారు. వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉందని.. ప్రజా ధనంతో ప్రజా వేదికను నిర్మిస్తే రెండు గంటల్లో కూల్చేశారని అన్నారు. తాము అభివృద్ధి చేస్తే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక గడచిన 22 నెలలుగా విధ్వంసమైన వ్యవస్థల్ని పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు గానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని...విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మరోమారు స్పష్టం చేశారు. గత పాలకులు 9 సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తోందని.. ప్రజలు ఇచ్చే సహకారమే



పెద్ద శక్తిగా సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. పంచాయితీరాజ్ లో పవన్ కల్యాణ్ మార్పులు తెచ్చారని.. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ సంస్కరణలు తెచ్చి పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించేలా చేశారని అన్నారు. ఇక నుంచి ప్రతీ సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి సమాచారం అడుగుతామని సీఎం అన్నారు. టీమ్ లీడర్ గా ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తేనే మొత్తంగా ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు హాజరయ్యారు.

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

**రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర :** విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి



నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

## ఎపి, తెలంగాణల్లో మూడు రోజుల పాటు వర్షాలు

మొదటి పేజీ తరువాయి

ఏపీలో శుక్ర, శనివారాల్లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవడం సహా గంటకు సుమారు 40 – 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇటు తెలంగాణలోనూ కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని, వేడి, తేమ సహా అసౌకర్యమైన వాతావరణం ఏర్పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు.. వర్షాలతో ఇదే తరహా వాతావరణం నెలకొంటుందని పేర్కొంది.

## మూడు నెలల్లో 81 శాతం పెరిగిన గ్యాస్ ధర

కేవలం మూడు నెలల్లో 81 శాతం మేర పెరిగింది' అని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ఆరోపించారు. గ్యాస్ ధర పెంపెదల వల్ల టీ స్టాల్, ధాబా, హోటల్, బేకరీ, స్వీట్ షాప్ – ఇలా ప్రతి ఒక్కరి వంటగదిపై భారం పడుతుంది. ఇది మీ ప్లేట్ (మీరు తినే ఫుడ్‌పై)పై కూడా ప్రభావం పడుతుంది. మొదట గ్యాస్‌పై దాడి.. ఆ తర్వాత పెట్రోల్– డీజిల్ దాడి అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### శంషాబాద్ ఓఆర్ఆర్ వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం..

వేగంగా దూసుకొచ్చిన కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి నుజ్జునుజ్జయింది. దీంతో లారీకి వెనుక భాగంలో ఇరుక్కుపోయింది. ప్రమాదం జరిగినప్పుడు కారులో ఏడుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కొన ఊపిరితో ఉన్న మహిళను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# వాణిజ్య సిలిండర్ పై ఏకంగా రూ.993 పెంపు



ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ ల దాడులతో చమురు రవాణాకు అంతరాయం నెలకొన్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరిలో ఇరాన్ పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి వాణిజ్య సిలిండర్ ధరను కేంద్రం మూడుసార్లు పెంచింది. మార్చిలో రూ.144, ఏప్రిల్ ఒకటిన రూ.195, ఇప్పుడు ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఒక్క సిలిండర్ ధర రూ.3వేలు దాటింది. పెరిగిన ధరలు రెస్టారెంట్లు, హోటల్స్ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పులేదు.

# కార్మిక వర్గానికి మోడీ మేడే గిఫ్ట్

మొదటి పేజీ తరువాయి

మోడీ ప్రభుత్వం వ్యవస్థీకృత దోపిడికి పాల్పడుతుందని సిద్ధరామయ్య తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.మేము మొదటి నుండి హెచ్చరిస్తున్నట్లే, అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం మళ్లీ ధరలను పెంచింది. ఎన్నికల సమయంలో ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి పెంపులను నిలిపివేసింది. మే 1న వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ. 993 పెంచడంతో, ఒక్కో సిలిండర్ ధర రూ. 3,071.50కి చేరింది అని ఆయన అన్నారు.కేవలం నాలుగు నెలల్లోనే మోడీ ప్రభుత్వం వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలను ఆరుసార్లు పెంచింది. దీంతో ప్రజలపై భారం రూ. 1,518 మేర పెరిగింది. ఇది పరిపాలన కాదు. వ్యవస్థీకృత దోపిడి అని సిద్ధరామయ్య విమర్శించారు. ప్రపంచ పరిస్థితులు మారిన ప్రతిసారీ, మోడీ భారత పౌరులను కాపాడటానికి బదులుగా, ఆ భారాన్ని వారిపైనే మోపుతున్నారు. ఆయన ఎంత ప్రచారం పొందినా డొల్లగా ఉన్న విదేశాంగ విధానం మన ఆర్థిక వ్యవస్థను కాపాడటంలో విఫలమైంది. దానివల్ల ఇప్పుడు సామాన్య భారతీయులు దానికి మూల్యం చెల్లిస్తున్నారు అని ఆయన ఎక్స్ పోస్టులో ఆరోపించారు. గ్యాస్ ధర పెంపు కేవలం వ్యాపారాలనే కాకుండా ప్రతి ఇంటినీ ప్రభావితం చేస్తుంది. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న భోజనశాలలు, క్యాటరింగ్ సేవలు ధరలను పెంచవలసి వస్తుంది. దీనివల్ల రోజువారీ ఆహారం మరింత ఖరీదవుతుంది. ఒక కప్పు టీ నుండి, సాధారణ భోజనం వరకు ప్రతిదీ ఖరీదవుతుంది. పట్టణ కార్మిక వర్గం, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపార యజమానులు ఎక్కువగా నష్టపోతారు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలు, తగ్గుతున్న ఆదాయాలు.. మరిన్ని కష్టాలు.. ఇదే మేడే నాడు కార్మిక వర్గానికి మోడీ ఇచ్చిన గిఫ్ట్. కార్మికులు గౌరవం, వేతనం కోసం అడుగుతుంటే.. మోడీ ప్రభుత్వం వారికి అన్నింటిపై ధరలు పెంచి ద్రవ్యోల్బణం దెబ్బకు విలవిల్లాడేలా చేస్తోంది.ఇది ఆరంభం మాత్రమే. ఇలాంటి పెరుగుదలలు మరిన్ని ఉంటాయి. భారం పౌరులపై పడుతూనే ఉంటుందని



సిద్ధరామయ్య ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి, ఆ తర్వాత వారిపై భారం మోపడం ఇదే మోడీ మోడల్ అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శనివారం, మే 02, 2026





# కూటమి పాలన.. ప్రతి ఇంటా సంక్షేమ వెలుగు

**ఏడాదికి రూ.42 వేల లబ్ధి.. యువతకు లక్షలాది ఉద్యోగాలే లక్ష్యం**

**కార్యాచరణలో ఎన్టీఆర్ భరోసా కారకం పాడులో మంత్రి కొలుసు పార్థసారథి ఆత్మీయ పర్యటన**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. శుక్రవారం కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ నగదును అందజేశారు.ఇంటి ముంగిటకే మంత్రి గ్రామంలో పర్యటించి, అవ్వాతాతల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మంత్రి. రికార్డు స్థాయి పెట్టుబడులు కూటమిపై నమ్మకంతో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు.. తద్వారా 7 లక్షల ఉద్యోగాల సృష్టి.చారిత్రాత్మక పింఛన్ల పెంపు దేశంలోనే ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేల వరకు ఆర్థిక ఊతం.సూపర్ సిక్స్ అమలు: ఉచిత గ్యాస్, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణంతో సామాన్యుడిపై ఆర్థిక భారం తగ్గింపు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నా, ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే మా ప్రభుత్వ అంతిమ విజయం అని మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారుపామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ, గత ప్రభుత్వం అభివృద్ధిని గాలికొదిలేసిందని, కానీ నేడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు పరిశ్రమలు కూడా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కృష్ణజిల్లా పార్టీ అధ్యక్షులు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి పర్యటనతో కారకంపాడులో పండగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు తమ ఇళ్ల వద్దకే మంత్రి వచ్చి పింఛన్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బందర్ రోల్డ్ గోల్డ్ పరిశ్రమ.. వేలాది మందికి ఉపాధి కల్పవల్లి

**మైక్రో గోల్డ్ పెయింటింగ్ ఆధునిక పరిశ్రమను ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, వల్లభనేని అనుదీప్**

**పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు మంత్రి వెల్లడి**

**నూతన పరిశ్రమను నెలకొల్పిన జనసేన నేత తరుణ్ కుమార్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బందర్ రోల్డ్ గోల్డ్ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం జ్యువలరీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన మైక్రో గోల్డ్ పెయింటింగ్ ఆధునిక పరిశ్రమను ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ఆయన శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఆధునిక సాంకేతికతతో ఉపాధి అవకాశాలుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ పరిశ్రమ ప్రపంచానికే ఆదర్శమని, ఇది వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని కొనియాడారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని పరిశ్రమలు నెలకొల్పేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం విద్యుత్ రాయితీలు ఇవ్వడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.యువ పారిశ్రామికవేత్తగా తరుణ్ కుమార్ ఆదర్శంఈ ఆధునిక పరిశ్రమను నెలకొల్పిన జనసేన పార్టీ 5వ వార్డ్ ఇంచార్జ్ తరుణ్ కుమార్ ను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. యువత కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని, తరుణ్ కుమార్ వంటి యువ నాయకులు పరిశ్రమల రంగంలోకి రావడం శుభపరిణామమని కొనియాడారు. జనసేన పార్టీలో క్రియాశీలక నాయకుడిగా ఉంటూ, వ్యాపార రంగంలోనూ అడుగుపెట్టడం పట్ల పలువురు నేతలు ఆయనను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి తనయుడు వల్లభనేని అనుదీప్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని దుర్గాప్రసాద్, ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కొట్టే వెంకట్రావు, జనసేన నాయకురాలు పిన్నిశెట్టి నాగ ఛాయాదేవి, శాయన శివయ్య, పినిశెట్టి వేణు, కర్రెడ్ల సుశీల మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే పింఛన్ల పండుగ.. తాళ్లపాలెంలో ఇంటింటికీ వెళ్లిన నేతలు

ప్రజాభూమి కృష్ణాజిల్లా రూరల్



మచిలీపట్నం నియోజకవర్గంలోని తాళ్లపాలెం పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు, తాళ్లపాలెం పంచాయతీ ఇంచార్జ్ కొనకళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లను అందజేశారు.ప్రజా సంక్షేమే చంద్రన్న లక్ష్యం కొనకళ్ళ నాగరాజుఈ సందర్భంగా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కొనకళ్ళ



నాగరాజు మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే పింఛన్లను రూ. 4,000 కు పెంచి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు కానీ నేడు కూటమి ప్రభుత్వం గౌరవప్రదంగా ఇంటి వద్దకే వచ్చి నగదు అందిస్తోందని ఆయన గుర్తు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర నాయకత్వంలో మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందుకోవడంతో వృద్ధులు, వికలాంగులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకి, మంత్రి కొల్లు రవీంద్రకి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు.గ్రామగ్రామాన ఉత్సాహంగా పంపిణీతాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పంపిణీలో పాల్గొన్నాయి. మచిలీపట్నం నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రమేష్ బాబు, శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు) పర్యవేక్షణలో వివిధ గ్రామాల్లో ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల ఆధ్వర్యంలో పంపిణీ సజావుగా సాగింది.అధికారుల పర్యవేక్షణఈ కార్య క్రమంలో తాళ్లపాలెం పంచాయతీ వీఆర్వో సాయి గణేష్ పాల్గొని పంపిణీ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నగదు అందజేస్తున్నా మని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎక్కడున్నా...

# అక్కడికి వచ్చి పింఛన్లు అందజేత

### హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 149 వ,సచివాలయం కి చెందిన మౌలిక సదుపాయాల కార్యదర్శి బ్రహ్మారెడ్డి పింఛను లబ్ధిదారులకు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడు తున్న వారు ఎక్కడున్నా అక్కడికే వెళ్లి పింఛన్లు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. 149 వ,సచివాలయం పరిధిలోని ఫ్రైజెర్ పేటకు చెందిన మోతపోతుల సీతామహాలక్ష్మీ ఎలియాస్ మాధవి ఆరునెలల క్రితం ఇంట్లో జారి పడగా తొంటి ఎముక విరిగింది. ఆమె ప్రస్తుతం 48 వ, డివిజన్ పరిధి లోని బంగారయ్య కొట్టు సెంటర్ లో నివాసం ముంటుంది. శుక్రవారం ఉదయం బ్రహ్మారెడ్డి ఆమె ఎక్క డ ఉంటుందో ఆరా తీసి అక్కడికే వచ్చి ఆమెకు పింఛను అందించారు. దాంతో లబ్ధిదారులు బ్రహ్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మచిలీపట్నంలో ఘనంగా కార్మిక దినోత్సవం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి



మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా మచిలీపట్నం నగరంలో సేవా కార్యక్ర మాలు మిన్నంటాయి. రామనాయుడు పేటలోని గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య కేంద్రాన్ని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బాలశౌరితో పాటు మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు డీసీఎంఎస్ (DCMS) చైర్మన్ బండి రామకృష్ణ, యువ నాయకులు వల్లభనేని అనుదీప్ పాల్గొన్నారు.సేవయే



పరమావధి కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీ బాలశౌరి కొనియాడారు. యువ నాయకులు వల్లభనేని అనుదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక రామనాయుడు పేట ప్రజలు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.పేద ప్రజలకు, కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించాం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి అని వల్లభనేని బాలశౌరి తెలిపారుఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే వెంకటరావు, శాయన శివయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు జన సైనికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మంత్రి కొల్లు రవీంద్రకు ప్రజాభూమి వార్షికోత్సవ డైరీ అందజేత

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం, పోతేపల్లి జ్యువెలరీ పార్కులో రాష్ట్ర గనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్రా ని ప్రజాభూమి కృష్ణా జిల్లా బ్యూరో అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్రిక తరపున రూపొందించిన వార్షికోత్సవ డైరీని మంత్రికి అందజేశారు.ప్రజా సమస్యలకు 'ప్రజాభూమి వారధి మంత్రి ప్రశంసడైరీని అందుకున్న అనంతరం మంత్రి కొల్లు రవీంద్రా మాట్లాడుతూ ప్రజాభూమి పత్రిక పనితీరుపై ప్రశంసలు కురిపించారునిజాయితీతో కూడిన జర్నలిజం సమాజంలో జరుగుతున్న వాస్తవాలను, ప్రజల ఇబ్బందులను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ప్రజాభూమి పత్రిక తనదైన ముద్ర వేసుకుందని కొనియాడారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ



కొనసాగించాలని ఆకాంక్షించారు.విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి ఎంతో అవసరమని, ఆ దిశగా ప్రజాభూమి అడుగులు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. పత్రిక మరెన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని, ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకోవాలని మంత్రి అనంత సురేష్‌కు మరియు పత్రికా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి కొనకల్ల నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, జనసేన పార్టీ నాలుగో డివిజన్ ఇంచార్జ్ పిన్నిశెట్టి నాగ సాయిదేవి, జనసేన ఐదవ డివిజన్ ఇంచార్జ్ తరుణ్ కుమార్, పిన్నిశెట్టి వేణుతదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక శోభ..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యువ నేత వల్లభనేని అనుదీప్**

**జలాల్‌పేట ఆలయంలో అట్టహాసంగా నరసింహ జయంతి మహోత్సవాలు**

**భక్తులతో పోటెత్తిన ఆలయ ప్రాంగణం**

మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నంలోని జలాల్‌పేటలో వెలసిన అత్యంత పురాతనమైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా రెండవ రోజు పౌర్ణమి తిథిని పురస్కరించుకుని ఆలయంలో అఖండ దీపారాధన, విశేష అర్చనలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తనయుడు జనసేన పార్టీ యువ నాయకుడు వల్లభనేని అనుదీప్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆధ్యాత్మిక నిలయం వల్లభనేని అనుదీప్‌పూజా అనంతరం వల్లభనేని అనుదీప్ మాట్లా డు తూ.. మచిలీపట్నంలో అత్యంత పురాతనమైన ఈ నరసింహస్వామి ఆలయం ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోందని కొనియాడారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలోని పురాతన ఆలయాల ప్రాచుర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.భక్తులతో కిక్కి రిసిన ప్రాంగణంజయంతి మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన అఖండ దీపారాధన కార్య క్రమాన్ని వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తుల కోలాహ లంతో, గోవింద నామస్మరణతో మారుమోగింది. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా పక్కాగా సౌకర్యాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వల్లభనేని అను దీప్ తో పాటు జనసేన పార్టీ నాయకులు కొట్టే వెంకట్రావు, మంత్రి పృథ్వి మరియు ఇతర ముఖ్య నేతలు హాజరై స్వా మివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# చారిత్రక అడుగు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**బందర్ ఎంపీ వల్లభనేని బాలశౌరి హర్షం.. త్వరలోనే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవలను చిరస్థాయిగా నిలిపేలా మచిలీపట్నంలో స్మారక భవన నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల బందర్ పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం జిల్లా ప్రజలకు మరియు పట్టాభి అభిమానులకు గొప్ప వార్త అని ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం జిల్లా కేంద్రంలో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఈ అద్భుత స్మారక భవనాన్ని నిర్మించనున్నారు.నిధుల మంజూరు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మొదటి దశ పనుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 6.5 కోట్లు ఇప్పటికే మంజూరు చేసింది. భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని ఆహ్వానించామని, ఆమె తప్పక హాజరవుతారని ఎంపీ ధీమా వ్యక్తం చేశారు.భోగరాజు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నం గర్వించదగ్గ మహ నీయులు. ఆయన ఆశయాలను, బ్యాంకింగ్ రంగానికి ఆయన చేసిన కృషిని భావితరాలకు తెలియజేయడమే ఈ స్మారక భవన ప్రధాన ఉద్దేశ్యం అని ఎంపీ బాలశౌరి తెలిపారు ఆంధ్ర బ్యాంక్ స్థాపన ద్వా రా తెలుగు వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేసిన పట్టాభి గారికి తగిన గౌరవం కల్పించేలా ఈ భవనాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దనున్నారు. కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

# లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ : కుంచె నాని

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లను చేరవేస్తున్నామని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని (దుర్గాప్రసాద్) పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని ఒకటో వార్డు మరియు 11వ వార్డు జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా సేవలో ముందంజవార్డు ఇంచార్జ్ మరియు మాజీ కౌన్సిలర్ బత్తిని దాస్ గోపయ్య తో కలిసి కుంచె నాని స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కుంచె నాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యే యంగా పనిచేస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి ముంగిటకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యకర్తల ఉత్సాహంఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. కుంచె నాని మరియు బత్తిని దాస్ గోపయ్య మరియు అసిమ్ బేగ్ బృందం నాయకత్వంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పింఛన్ కార్యక్రమంలో కుంచె నాని (మార్కెట్ యార్డ్ చైర్మన్), బత్తిని దాస్ గోపయ్య (మాజీ కౌన్సిలర్).మచిలీపట్నం కార్పొరేషన్, ఒకటో వార్డు.ఒకటో తారీఖు పింఛన్ల పంపిణీ కార్యక్రమం. మచిలీపట్నం శాసనసభ్యులు మంత్రి కొల్లు రవీంద్ర మేరకు ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, గౌరవప్రదంగా పింఛన్ అందేలా చూస్తున్నాం. ప్రజలకు సేవ చేయడమే మా ప్రథమ కర్తవ్యం అన్ని కుంచె నాని (దుర్గాప్రసాద్) తెలిపారు.

# సేవా పథంలో వసంత స్మృతి ఆర్సీఎం వృద్ధాశ్రమంలో ఘనంగా 5వ వర్ధంతి

**పాత్రికేయ దిగ్గజం నందం రామారావు కుమార్తెకు నివాళులు**

**వృద్ధులకు అన్నదానం, నిత్యావసరాల పంపిణీ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

సీనియర్ పాత్రికేయులు, నవలా రచయిత నందం రామారావు ప్రథమ కుమార్తె, దివంగత ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నందం వసంత 5వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక ఆర్సీఎం వృద్ధాశ్రమంలో భక్తిశ్రద్ధలతో, సేవా దృక్పథంతో నిర్వహించారు.గుర్తుకు వస్తున్న వసంత జ్ఞాపకాలు.. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన నందం వసంత, 2021 మే 1వ తేదీన కరోనా మహమ్మారి బారిన పడి అకాల మరణం చెందారు. ఆమె మరణం కుటుంబానికే కాక, విద్యా రంగానికి తీరని లోటును మిగిల్చింది. ఆమె సేవా గుణాన్ని, ఆశయాలను సజీవంగా ఉంచేందుకు కుటుంబ సభ్యులు ప్రతి ఏటా ఈ వర్ధంతిని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తున్నారు.అన్నదానం.. మానవత్వానికి నిదర్శనంవర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధుల కు కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. కేవలం భోజనమే కాకుండా, ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. వసంత జీవితం సేవాభా వానికి నిదర్శనం.. ఆమె చూపిన బాటలోనే మేము నడుస్తున్నాం అని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఉద్వేగంగా పేర్కొన్నారు.తరలివచ్చిన పాత్రికేయ లోకంఈ కార్యక్రమంలో వసంత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మానవతా విలువలు అందరికీ ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ పాత్రికేయులు పాల్గొ న్నారు. అంబటి శేషుబాబు (సాక్షి మచిలీపట్నం ఆర్సి ఇంచార్జ్ )కంచర్ల కృష్ణ ప్రసాద్ (రాజ్ న్యూస్ జిల్లా బ్యూరో)లాజరు (బి ఆర్ కె స్టాఫ్ రిపోర్టర్)బత్తుల రామకృష్ణ (వార్తా ప్రభ సబ్ ఎడిటర్) బట్ట శంకర్ (అమరావతి దినపత్రిక బ్యూరో)లీలా ప్రసాద్ (ఇండియన్ పవర్)జయకర్ బాబు, శ్రీహరి (సూర్య దినపత్రిక జిల్లా బ్యూరోలు)శ్యామ్ (స్కై లైన్ రిపోర్టర్)సొంటి మురళి కృష్ణ, వక్కలంక రామ క ృష్ణ ( ఆ ంధ్రప్రభ ) మరియు ఇతర పాత్రికేయ మిత్రులు, కు టుంబ సభ్యులు పాల్గొని వసంత చేసిన సేవలను స్మరించుకు న్నారు.



ప్రజాభూమి



## ప్రజల సమస్యలకు మంత్రి కందుల దుర్గేష్ తక్షణ స్పందన

- పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ఐఐటీ చదువుపై భరోసా.. కిడ్నీ బాధితురాలికి అండగా ఉంటామని హామీ
- పట్టణంలో ఆర్వోబి పనుల వేగవంతంపై నిడదవోలు వాసుల హర్షం..త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం



ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు

నిడదవోలు పట్టణంలో ఆర్వోబీ పనులను వేగవంతం చేస్తున్నందుకు పలువురు స్థానికులు మంత్రి దుర్గేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వంతెన పూర్తయితే దశాబ్దాల కాలంగా ఉన్న ట్రాఫిక్ కష్టాలు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం జెడ్పీహెచ్ఎస్ శెట్టిపేటలో చదువుతున్న తాళ్ళపాలెంకు చెందిన భవన యమున అనే విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదవి పదో తరగతిలో 547 మార్కులు సాధించిన సందర్భంగా మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఐఐటీ చదువుతానని కోరిన ఆ బాలికకు ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అదే విధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళ తన సమస్యను వివరించగా మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

## సొసైటీ సీఈఓ వెంకటేశ్వరావు రైతులకు అందించిన సేవలు స్ఫూర్తి దాయకం : ఛైర్పర్సన్ :కామిశెట్టి రంగారావు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు



తిల్లపూడి సొసైటీ సీఈఓ గా ఆకుల వెంకటేశ్వరావు 42 ఏళ్ళ పాటు రైతులకు అందించిన సేవలు స్ఫూర్తి దాయకం అని తిళ్ళపూడి కోపరేటివ్ సొసైటీ ఛైర్పర్సన్ కామిశెట్టి రంగారావు అని అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం తిళ్ళపూడి లో గ్రామ పెద్దల సమక్షంలో తీళ్ళపూడి సొసైటీకి 42 సంవత్సరములుగా విశేష సేవలు అందించిన కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు ని గ్రామపెద్దలు అభినందించి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కామిశెట్టి అయ్యప్ప నాయుడు,సాగు నీటి సంఘం అధ్యక్షులు ఇంటి శ్రీరాముడు, జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, నీలం తాతాజీ, కామిశెట్టి వెంకటరత్నం, కామిశెట్టి వెంకట నారాయణ, యెనుముల భాస్కరరావు, నడపన రామాంజనేయులు, నడపన వెంకట సుబ్బా రావు, భోగిరెడ్డి వెంకటేశ్వర రావు, సొసైటీ సిబ్బంది పాల్గొని వెంకటేశ్వర్రావు సేవలును కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు ని ఘనంగా సత్క రించారు. సన్మాన గ్రహీత వెంకటేశ్వరావు మాట్లాడు తూ తన సర్వీస్ కాలం లో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికులు, శ్రామికులే నా అభిమానులు

### మండుటెండలో రిక్షా తొక్కిన మంత్రి నిమ్మల

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు



సమాజ అభివృద్ధితోపాటు రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల శ్రమ పడే కార్మికులు, శ్రామికులే నా అభిమానులని అటువంటి వారితో కలిసి పని చేస్తున్నప్పుడు కష్టం విలువ తెలియడంతో పాటు నిజమైన సంతృప్తి ఆనందం కలుగుతుందని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని శుక్రవారం పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి నిమ్మల మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో మండుటెండను సైతం లెక్కచేయకుండా రిక్షా కార్మికులతో కలిసి రిక్షా తొక్కుతూ కార్మికులను ఉత్సాహపరిచారు. గాంధీ బొమ్మల సెంటర్ నుంచి పెద్ద గోపురం, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, కారుమూరి వారి వీధి, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, అన్న క్యాంటీన్, సంత మార్కెట్, ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్ మీదుగా వ్యవసాయ మార్కెటింగ్ యార్డుకు దాదాపు 5 కిలోమీటర్లు సాగింది. అనంతరం కార్మికులతో సభ నిర్వహించి కార్మికులందరికీ టీ షర్టు అందజేయడం జరిగింది. ఉత్సాహంగా ఉన్న కార్మికులను మరింత ఉత్సాహపరిచేలా నోటితో ఈలవేసి ఆనందపరిచారు. కార్మిక సంఘ నాయకులను శాలువాగప్పి సత్కరించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రతి వస్తువు, సౌకర్యాల వెనక కార్మికుని శ్రమ దాగి ఉంటుందన్నారు. సమాజంలో స్వార్థం లేకుండా కష్టాన్ని నమ్ముకునే కార్మికులు శ్రామికులను గౌరవించాలని ఉద్దేశంతోనే ప్రతి ఏటా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అవకాశం వచ్చినప్పుడల్లా కార్మికులు, కర్షకులు, భవన నిర్మాణ కార్మికులతో కలిసి పనిచేస్తుంటానన్నారు. సభలో పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రం శెట్టి పద్మారావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, సెదగం సురేంద్ర, మండెల రాంప్రసాద్, ధనాన్ని సూర్య ప్రకాష్, బిట్రా లక్ష్మీనారాయణ , సత్యనారాయణ, పుచ్చకాయల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్ - నగదు స్వాధీనం



ప్రజాభూమి - బుట్టాయిగూడెం

కోడి పందాలు ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై పి.చెన్నారావు తెలిపారు. మండలంలోని దాసయ్యపాలెం గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో సబ్ ఇన్స్పెక్టర్ పి.చెన్నారావు సిబ్బందితో కలిసి కోడిపందాలు ఆడుచున్నవారిపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసనట్లు చెప్పారు. వారి వద్ద నుంచి రూ.7100/- నగదును , రెండు కోడి పుంజులు , ఒక కోడి కత్తి, నాలుగు మోటార్ సైకిళ్లు స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.చెన్నారావు చెప్పారు.

## కార్మికులకు, శ్రమజీవులకు మేడే శుభాకాంక్షలు: మంత్రి కందుల దుర్గేష్

- విజ్జేశ్వరంలో మే డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి...మే డే వర్ధిల్లాలి అంటూ నినదించిన మంత్రి దుర్గేష్
- కార్మికుల నాయకుడు మంత్రి దుర్గేష్ అని కొనియాడిన సీఐటీయూ నాయకులు జువ్వల రాంబాబు, కార్మిక నేతలు

ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు

లోకాన్ని నడిపించే చక్రం శ్రామికుడి చెమట చుక్కేనని, సమాజ ప్రగతికి పునాది వేస్తున్న ప్రతి కార్మిక సోదరుడికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా విజ్జేశ్వరం గ్రామంలో నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. "వృత్తి ఏదైనా శ్రమ ఒక్కటే.. శ్రమను గౌరవించడం, శ్రామికుడికి బాసటగా నిలవడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. కార్మికులు గౌరవంగా జీవించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, వారి హక్కుల పరిరక్షణకు మరియు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తుందని భరోసా ఇచ్చారు. అనంతరం "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. మే డే వర్ధిల్లాలి" అంటూ కార్మికులతో కలిసి మంత్రి దుర్గేష్ నినదించారు.



మంత్రి దుర్గేష్ కి విప్లవ వందనాలు తెలిపిన సీఐటీయూ నేతలు

కార్మికుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు చేరువైన నాయకుడని సీఐటీయూ నాయకులు జువ్వల రాంబాబు కొనియాడారు. మార్గమధ్యలో తాము కోరగానే కారు దిగి వచ్చి కార్మికులతో కలిసి మే డే కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపడం మంత్రి దుర్గేష్ సామాజిక స్పృహకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కార్మికుల పక్షాన నిలిచిన మంత్రికి జువ్వల రాంబాబు విప్లవ వందనాలు తెలియజేశారు. మంత్రి దుర్గేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో శ్రమజీవులు పాల్గొన్నారు.

## కార్మిక రక్షణ చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య

### సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమొక్రసీ

ప్రజాభూమి - బుట్టాయగూడెం



కార్మికరక్షణ చట్టాలను రద్దు చేయడం దుర్మార్గ మైన చర్య అని, దానికి పాల్పడే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా సీనియర్ నాయకుడు ధర్మల సురేష్ అన్నారు. మే డే సందర్భంగా మండలంలోని దొరమామిడిలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ 1886 మే 1న 5 లక్షల మంది కార్మికులు అమెరికాలోని చికాగో నగరంలో తమ డిమాండ్ల సాధనకు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని చెప్పారు. ఆ సందర్భంలో పోలీసులు జరిపిన కాల్పులలో వందలాది మంది కార్మికులు గాయపడ్డారని, ఎనిమిది మంది కార్మికులు వీరమరణం పొందారని చెప్పారు. దాంట్లో ఒక కార్మికుడు చనిపోతూ తన దుస్తులకు అంటుకున్న రక్తాన్ని కార్మిక వర్గానికి చూపిస్తూ చనిపోయాడని చెప్పారు. ఆనాటి నుండి ఎర్రజెండా కార్మి కుల చిహ్నంగా మారిందని వివరించారు. కార్మిక వర్గం ఎర్ర జెండా నీడలో అనేక పోరాటాలను చేసి, ఎనిమిది గంటల పనితో పాటు కార్మికులకు రక్షణగా అనేక చట్టాలను భారతదేశంలో సాధించుకున్నారని చెప్పారు. నేటి కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా దుర్మార్గమైన చర్యలు చేపడుతుందని ధ్వజమెత్తారు కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని, ఎనిమిది గంటల పని నిలబెట్టుకోవడం కోసం కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం కార్మికులు త్యాగాలతో కూడిన పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికసంఘ నాయకులు పాకిరం రాజేష్, జేడీ సురేష్, కొప్పాల నాగరాజు, కలపాల రవి, కొండపల్లి శ్రీను, ఆటో యూనియన్ నాయకులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి - పెదవేగి

దెందులూరు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శుక్రవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. దెందులూరు నియోజకవర్గ వ్యాప్తంగా 35 వేల మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు రూ. 15కోట్ల 62లక్షల70వేల రూపాయలను అందించిన కూటమి ప్రభుత్వం.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కొనసాగుతున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమం.?

## ఏలూరులో ఘనంగా 140 వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు

అంతర్జాతీయ 140 వ శ్రామిక దినోత్సవాన్ని ఏలూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ యార్డు ఐఎఫ్టియు కార్యాలయం, వన్‌టౌన్ మార్కెట్ సెంటర్, మెయిన్ బజార్ కన్నయ్య పార్క్ వద్ద హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, "కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, వారి శ్రమకు తగిన గుర్తింపు రావాలని" ఆకాంక్షించారు. "కార్మికుల శ్రమకు విలువ పెట్టాలి. శ్రమశక్తే అభివృద్ధికి పునాది" అని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మేడే సందర్భంగా కార్మిక హక్కులకు ఎదురవుతున్న ప్రమాదాలను ఆయన ఎత్తి చూపారు. "వేతనాలు, బోనస్లు, పెన్షన్లు కోతకు గురవుతున్నాయి. రిటైర్మెంట్ వయసు పెంచుతూ కార్మిక హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని చెప్పారు. ముఖ్యంగా సమ్మె హక్కుపైనా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "మేం కూడా మనుషులమే. మా శక్తికి పరిమితులు ఉన్నాయి. రోజు పొడవునా దోచుకున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చేసిన పోరాటం మానవ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచింది" అని రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. 24 గంటల్లో 8 గంటలు పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటలు వికాసానికి సాధించుకోవడం కార్మిక పోరాటానికి ప్రతీక అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో హమాలీ వర్కర్లు పాల్గొన్నారు. "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి... మేడే వర్ధిల్లాలి..." అంటూ శ్రామిక సంఘ నాయకులు నినాదాలు చేశారు.



## ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం

- అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కొత్తపేట పెదగుళ్లపాలెంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపిగ్గా ఆలకించిన ఆయన వారి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 96 అర్జీలు వచ్చాయి. వాటిలో పలు సమస్యల్ని ఎమ్మెల్యే బండారు అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ప్రజలనుంచి వచ్చిన ప్రతీ సమస్యను వీలైనంత తొందరగా పరిష్కరించాలన్నారు.

## ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు



నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 34,326 మంది లబ్ధిదారులకు రూ. 15.14 కోట్లను కూటమి ప్రభుత్వం పంపిణీ చేసిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కందుల దుర్గేష్ శుక్రవారం ఉదయాన్నే నిడదవోలు పట్టణంలోని బసివిరెడ్డిపేటలో పర్యటించారు. అధికారం అంటే హోదా కాదు, ప్రజలకు సేవ చేసే అవకాశమని చాటుతూ.. మంత్రి దుర్గేష్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి గడప గడపకూ పెన్షన్లను అందజేశారు. ఇటీవల తాళ్లపాలెంకు చెందిన వర వెంకటేశ్వరరావు మృతి చెందడంతో ఆయన భార్య వర విజయమ్మకు కొత్తగా ఒంటరి మహిళ పెన్షన్ ను మంత్రి దుర్గేష్ అందించారు. నిడదవోలు రూరల్ మండలంలో 10092 మంది లబ్ధిదారులకు రూ.4.45 కోట్లు, అర్బన్ లో 4137 మందికి రూ.1.86 కోట్లు, పెరవలిలో 9993 మందికి రూ.4.35 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 10104 మందికి రూ.4.46 కోట్లు అందించామన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలు తద్వారా లబ్ధిదారులకు కలిగిన లబ్ధిని వివరించారు. అంతకుముందు నిడదవోలు పట్టణానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

ఎన్టీఆర్ భరోసా భద్రతా సామాజిక పింఛన్ల పంపిణీ ద్వారా పేద, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక భద్రతను కల్పిస్తూ జీవనోపాధికి అండగా నిలిచి భరోసాగా నిలవా లని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం పింఛన్ లబ్ధిదారులకు సామాజిక భద్రత, భరోసా, కల్పించి అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక పట్టణ పరిధిలోని 23 వ వార్డు నారాయణపేటకు చెందిన పలువురికి జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ స్వయంగా సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ప్రత్యేకంగా దివ్యాంగులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి వృద్ధులకు ఉన్న వ్యక్తులకు నెలవారీ పింఛన్ ప్రభుత్వం మంజూరు చేస్తూ జీవన భద్రతను కల్పిస్తోందన్నారు. కీలకంగా పేద కుటుంబాలకు మద్దతు ఇవ్వడం, లబ్ధిదారుల జీవన భద్రత అవసరాలకోసం నిరంతరం డబ్బు రావడం ద్వారా జీవిత ప్రమాణ స్థాయి మెరు గుపడుతోందన్నారు. పింఛన్ భద్రత కల్పించడంతోపాటు, సమాజంలోని బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేకూరుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని మెరుగు పరిచే విధంగా, నిరుపేదలకు నిత్య జీవనాధారం ఏర్పడుతుందన్నారు. నెలవారీ పింఛన్ అందిం చడం ద్వారా, పింఛన్ దారులకు ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు సహాయం అందుతోందన్నారు.ఆర్థికంగా బలహీనవర్గాల జీవితాల్లో స్థిరత్వం జీవన భద్రత చేకూరుతుందన్నారు. సమాజంలో వెనుకబడినవర్గాల వారికి సామాజిక జీవన భద్రతను కల్పించడం ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ల ప్రధాన ఉద్దేశమన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇతర సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ ముఖ్యమైన ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా అందుతున్న నెల నెలా సాయం, లబ్ధిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు తోడ్పడుతోందన్నారు. పింఛన్లను పారదర్శ కంగా, సమయానికి ప్రతి అర్హులకూ అందించేలా చర్యలు గైకొనడం జరిగిందని గ్రామస్థాయి వృద్ధాశ్రమాలలో వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరుగుతోందన్నారు. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందిస్తున్న సాయం ఎల్లప్పుడూ గౌరవప్రదంగా, బాధ్యతతో చేరేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తూ సామాజిక ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ పథక ప్రయోజనం ప్రతి అర్హులైన వ్యక్తి వరకు చేరేందుకు పౌరులు కూడా సహకరించాలని ఏవైనా సమస్యలు, వ్యత్యాసాలు గమనించినట్లయితే వెంటనే గ్రామ సచివాలయ కార్యాలయం లేదా జిల్లా కేంద్రంలోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు. జిల్లాలో సామాజిక భద్రత, సంక్షేమం మరింత బలోపేతం కావడానికి అందరూ సమన్వయం వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డి. రాంబాబు స్థానిక తాసిల్దార్ దివాకర్, మున్సిపల్ సచివాలయం సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
శనివారం 2, మే 2026

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అమోఘం: మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలు నియోజకవర్గ టాపర్ 'అమరావుపురి జెస్సిక'కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక అభినందనలు
- 592 మార్కులతో సత్తా చాటిన జెస్సిక.. అత్యుత్తమ మార్కులు సాధించిన బేబీ షాలిని, చంద్రిక ప్రియలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్
- విద్యార్థినులను శాలువాతో సత్కరించి, ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్



ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. నిడదవోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను మంత్రి దుర్గేష్ శుక్రవారం ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, పదో తరగతిలో 592 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచిన అమరావుపురి జెస్సిక ప్రతిభను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 583 మార్కులు సాధించిన సీసల బేబీ షాలిని, 573 మార్కులు తెచ్చుకున్న కణితి చంద్రిక ప్రియలను మంత్రి దుర్గేష్ శాలువాతో సత్కరించారు. అంతకుముందు జెడ్పీహెచ్ఎస్ శెట్టిపేటలో చదువుతున్న తాళ్ళపాలెంకు చెందిన భవన యమున అనే విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 547 మార్కులు సాధించిన సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందించారు. భవిష్యత్తులో ఐఏటీ చదువుతానని కోరిన ఆ బాలికకు ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ప్రణాళికాబద్ధమైన కృషి, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలరని ఈ విద్యార్థినులు నిరూపించారు. పేదరికం చదువుకు అడ్డంకి కాదని చాటి చెప్పారు" అని పేర్కొన్నారు. విద్యార్థినుల వెనుక ఉన్న తల్లిదండ్రుల కృషిని, ఉపాధ్యాయుల బోధనా పటిమను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వీరంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా తమ వద్దకు వచ్చి, స్వయంగా సన్మానించి, వెన్నుతట్టి ప్రోత్సహించడం పట్ల విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి దుర్గేష్ మాటలు తమలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లి దండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నూటికి నూరు శాతం మొదటి శ్రేణి ఉత్తీర్ణత సాధించిన భారతీయ విద్యా భవన్ స్కూల్



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని భారతీయ విద్యా భవ న్ స్కూలు విద్యార్థులు పదవ తర గతి పరీక్షల్లో నూటికి నూరు శాతం మొదటి శ్రేణి ఉత్తీర్ణత సాధించి పట్ట ణంలో సత్తా చాటింది. ఈ స్కూల్లో 27 మంది పదవ తరగతి పరీక్షలు రాయగా 27 మంది కూడా మొదటి శ్రేణి ఉత్తీర్ణత సాధించారు.వీరి లో రుబ్బి రిషిత 594 మార్కులు, ఎస్ లక్ష్మీ ప్రణీత 592 మార్కులు, బి రిషిక 579 మార్కులు సాధించి ప్రత్యేకత నిరూపించారు. 27 మంది లో 20 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించడం మరో విశేషం. ఈ సందర్భంగా పాలకొల్లు పట్టణ భారతీయ విద్యా వివన్ డైరెక్టర్ ఎం ఎస్ ఎన్ మూర్తి, వైస్ చైర్మన్ గాది జనార్ధన గుప్త, ప్రిన్సిపాల్ కే శివప్రసాద్, రేపాక నాగేశ్వరరావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా, ఆధునిక టెక్నాలజీతో, ఒత్తిడిని ఎదుర్కొంటూ, మానసికంగా విద్యార్థులను ప్రణాళిక బద్ధంగా, ఇష్టపడి చదివేల విద్యార్థులు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్రతి ఆదివారం కంప్యూటర్ క్లాసులు, గ్రంథాలయం తెరచి పుస్తక పఠనం చేయిస్తామని తెలిపారు. సామంతపూడి శ్రీరామరాజు, తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయులు అంకితభావం, విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా చదువుతోపాటు సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు కూడా నేర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన రుబ్బిరిషిత, లక్ష్మీ ప్రణతి, రిషిక లను పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

## కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

అఖిల భారత రైతు కూలి సంఘం



ప్రజాభూమి - బుట్టాయగూడెం

కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకుడు వి.సద్గురు పిలుపునిచ్చారు. 140వ మే డే సందర్భంగా కేఆర్ పురం గిరిజన కార్పొరేషన్ సివిల్ సప్లై హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మేడే వేడుకలలో సద్గురు మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల రక్షణ కోసం అనేక పోరాటాలలో కార్మికులు ప్రాణాలు అర్పించి కార్మిక హక్కులు సాధించారని అన్నారు. అటువంటి హక్కులను నేటి పాలక వర్గాలు రద్దు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. నేటి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కనుసన్నలలో నడుస్తున్నదని ధ్వజమెత్తారు. ప్రజల హక్కులకు భంగం కలిగే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. మోహన్, పూనెం రమణ, మడకం రాజ్ కుమార్, కె.రవి వర్మ, తెల్లం రాజ కుమార్, కొవ్వాసు సాయి, ఎమ్. వీరస్వామి, కోర్స కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరులో ఘనంగా మేడే ఉత్సవాలు

ప్రజాభూమి - కుక్కునూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి, సిఐటియు ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు భగత్ సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో జెండాలు ఎగరవేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి అమాలి పాయింట్ నుండి మెయిన్ సెంటర్ మీదగా విద్యుత్ కార్యాలయం కిష్టారం మీదగా ప్రదర్శనగా వెళ్లి ప్రతి సంఘాల వద్ద జెండా ఎగరవేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మే డే సందర్భంగా కుక్కునూరు పురవీధుల్లో కదం తొక్కిన మాస్ లైన్ కార్యకర్తలు 140 మే డే ఆవిర్భావ జెండాను కుక్కునూరు మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కుక్కునూరు కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే



కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మే డే జెండా ఆవిష్కరణ అనంతరం సిఐటియు నిర్వహించిన సభలో సాయికిరణ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమ ఇద్దామని ఈ సందర్భంగా తెలిపారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ పార్టీ జిల్లా నాయకులు బి సత్యనారాయణ మేడే ప్రాముఖ్యత ఎర్రజెండా నాయకత్వాన్ని జరిగిన పోరాటాలు విజయాల గురించి వివరించారు. ఈ మేడే కార్యక్రమంలో ఏఐటియుసి నుండి వరక శ్యామల రమణయ్య బిక్షం సోమరాజు నగేష్ శౌర్య. మరియు సి ఐ టి యు నుండి పట్ల లక్ష్మయ్య పులదాసు రమేష్ సుజాత రాజేశ్వరి వలి పాషా, సలీం పాషా, మహబూబ్ పాషా ,రాంబాబు రమాదేవి నాగలక్ష్మి అలివేలు. మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుండి ఎస్కే మున్ని ,పెంకె వీరబాబు, అప్పారావు సుభద్ర ముత్తమ్మ సుజాత సీత దేవయ్య రాజశేఖర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఘనంగా మేడే వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలోని మండల కేంద్రం సహా పలు గ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా సిపిఐ దాని అనుబంధ సంఘాలు ,సిపిఎం అనుబంధ సంఘాలు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘాలు, ఆటో యూనియన్ , తాఫీ యూనియన్ తదితరులంతా వారి వారి ప్రాంతాలలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కార్మిక నేతలు విరివిగా పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు అందజేసిన అబ్బూరి బ్రదర్స్



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

కూటమి ప్రభుత్వము సామాజిక పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తుందని అబ్బూరి సూరి ప్రకాష్‌రావు అన్నారు. తాడిచర్ల గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న అబ్బూరి సూర్యప్రకాశరావు అబ్బూరి లక్ష్మీనారాయణ, వడ్లపూడి దుర్గాప్రసాద్, మనుకొండ బజార్, నాదెళ్ల సీతారామయ్య, రాయపాటి సూర్యనారా యణ, అబ్బూరి గోపి నల్లమోతుల నాగార్జున, నల్లమోతుల సాంబశివరావు, పాల్గొన్నారు.

## పదో తరగతిలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే చింతమనేని అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి - పెదవేగి



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పెదవేగి మం డలం రాయన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం రాయన్నపాలెం పర్యటనలో ఉన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో చదువుతూ పదవ తరగతి ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ చాటిన ప్రతి ఒక్క విద్యార్థికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాయన్న పాలెం గ్రామంలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆత్మీయంగా పల కరించి, వారిని శాలువాలతో సత్కరించారు. పలగాని మైత్రి విష్ణు ప్రియ 569 మార్కులు, తాళం ఫణి శ్రీ 561, పొన్నూరి కోమలి శ్రీ 551 మార్కులతో ప్రతిభ చాటగా ఎమ్మెల్యే వీరిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. "కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు రేపటి సమాజానికి దిక్సూచీలు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే అద్భుతాలు సృష్టించగలరని రాయన్న పాలెం విద్యార్థులు నిరూపించారు" అని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఉన్నత చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, నియోజకవర్గానికి గర్వకారణంగా నిలవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా ఆయన అభినందించారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైశాఖ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహణ

వైభవంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

వైశాఖ మాసం పౌర్ణమి సందర్భంగా శోభనాచల గట్టుపై వెలసిన స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో శుక్రవారం ఉదయం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలరసాభిషేకం ఘనంగా నిర్వహించగా, అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో వరాహ పుష్కరిణి సమీపంలోని స్వయంభు శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో అమ్మవారికి విశేష అభిషేకాలు, స్నపనాలంకరణ, కుంకుమ పూజ, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. ఖాజా కిషోర్, జి చిన్నారి, ఎం సత్యకుమార్ దంపతులచే సమర్పించబడిన నూతన ఉత్సవ విగ్రహానికి ధాన్యాధివాసం, పుష్పాధివాసం, జలాధివాసం, పంచామృత ఫలరసాభిషేకం నిర్వహించి, చండీహోమం అనంతరం విగ్రహాన్ని దేవాలయానికి అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదం స్వీకరించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు.

## పదవ తరగతి ప్రతిభావంతుల విద్యార్థులకు ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. జీలుగుమిల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని డి. హాఫీజా, అంకన్నగూడెం టి.డబ్ల్యూ.ఏ గర్ల్స్ హై స్కూల్ నుంచి ద్వితీయ స్థానం, అలాగే జడ్పీహెచ్ఎస్ జీలుగుమిల్లి నుంచి తృతీయ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి



విజయాలకు దారి చూపిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సాలువాలతో సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున ఐదుగురు విద్యార్థులకు మొత్తం రూ.50,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో అపార ప్రతిభ ఉంది. సరైన ప్రోత్సాహం, మార్గదర్శనం కల్పిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. వారి ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన సహాయం అందించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, జనసేన పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు పూనెం ఆదిత్య, మన్నిడి సాయిబాబా, తమ్మన సాంబశివరావు, బుడిపుట్టి చిరంజీవి, గంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పీ. చంద్రావతి, ఉపాధ్యాయులు పి. నాగేశ్వరరావు, జీవీకే ప్రసాద్, బి. పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి మండలంలో ఘనంగా మేడే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి




ఆగిరిపల్లి మండలంలో మేడే సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో 11 చోట్ల, సిఐటియు ఆధ్వర్యంలో 5 చోట్ల జెండా ఆవిష్కరణ జరిగింది. మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపం, కొండగట్టు కాలనీ, ఆగిరిపల్లి సెంటర్, సుందరయ్య నగర్, సిపిఎం కార్యాలయం వద్ద జెండాలు ఎగురవేశారు. ఈదులగూడెం, చిన్న ఆగిరిపల్లి, ఈదర, నెక్కలం గొల్లగూడెం, అడవినెక్కలం ప్రాంతాల్లో కూడా సిపిఎం, సిఐటియు జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సభ్యులు సుమారు 20 మంది, సిఐటియు తరపున వివిధ రంగాలకు చెందిన 200 మంది కార్మికులు పాల్గొన్నారు. ముత్యాల నరేష్, కెవికె ప్రసాద్, శామ్యూల్, వులకయ్య, కిరణ్, పవన్, స్టాలిన్, అర్జునరావు, అనిల్, కోటేశ్వరావు, రాజులపాటి చంటి, బీఎన్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు.

## పాలసి గూడెం గ్రామంలో పెన్షన్లు అందజేసిన రోషన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి - కామవరపుకోట

కామవరపుకోట మండలం పోలాసిగూడెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ , అర్హులైన పెన్షన్దారులకు స్వయంగా పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు, వితంతువులకు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. స్థానికనాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళల సాధికారతకు సాంకేతికత తోడు : మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు

మహిళా సాధికారతకు సాంకేతికతను జోడించి డ్వాక్రా సంఘాల పనితీరును మరింత మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోని ఎస్ కేఎస్ మినీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని డ్వాక్రా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు (వూఏ) మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో డ్వాక్రా సంఘాల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి మరియు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడానికి ఈ మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు సామాజికంగా కూడా నిర్ణయాధికారం కలిగి ఉండాలని, అందుకోసమే సీఎం చంద్రబాబు



నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు ఆధునిక పరికరాలను కూడా అందిస్తోందని వెల్లడించారు.వీఓఏలు ఇకపై రిజిస్టర్ల నిర్వహణ కంటే మొబైల్ యాప్‌ల ద్వారా గ్రూపుల సమాచారాన్ని వేగంగా అప్‌లోడ్ చేయవచ్చన్నారు.రుణాల పంపిణీ, పొదుపు వివరాలు తక్షణమే ప్రభుత్వం మరియు లబ్ధిదారులకు తెలిసేలా ఈ సాంకేతికత దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని డ్వాక్రా మహిళలకు చేరవేయడంలో ఈ మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు. మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా ఫోన్లు అందుకున్న వీఓఏలు తమ పనిభారం తగ్గి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ఐక్యత వర్ధిల్లాలి అని, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినదించారు. ఈ సందర్భంగా పలువురు వీఐఏలు తమ అభిప్రాయాలను తెలిపారు. మంత్రి దుర్గేష్ వీఓఏలతో స్వయంగా మాటామంతి నిర్వహించారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 02 మే 2026

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ..

**- : బ్రహ్మసముద్రం మండలంలోని పోలేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు..**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పండుగ వాతావరణంలో





జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్లను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ల పంపిణీలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల్లో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నగదును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని, సజావుగా పెన్షన్లు పంపిణీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గతంలో ఉన్న పెన్షన్ మొత్తాన్ని భారీగా పెంచి, పేదలకు ఆర్థిక వెన్నుదన్నుగా నిలుస్తున్న తీరును వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో పెన్షన్ కోసం వృద్ధులు పడ్డ ఇబ్బందులను గమనించి, నేడు గౌరవప్రదంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తమ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసిఎల్పి కార్యచరణ ప్రణాళికని సిద్ధం చేయాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**- : డిఆర్డీఏ ద్వారా అందించే జీవనోపాధులను సద్వినియోగం చేసుకుని ఎంటర్ప్రెన్యూర్ గా ఎదగాలి**

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



ఏసిఎల్పి కార్యచరణ ప్రణాళికని సిద్ధం చేయాలని, డిఆర్డీఏ ద్వారా అందించే జీవనోపాధులను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ ఎంటర్ప్రెన్యూర్ గా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం బెలుగుప్ప మండలంలోని కాలవపల్లి గ్రామంలో ఉన్న రైతు సేవ కేంద్రంలో 2026-27వ సంవత్సరానికి సంబంధించి ఏసిఎల్పి (యాన్యువల్ క్రెడిట్ లైవ్లీవుడ్ ప్లాన్) కార్యచరణ ప్రణాళికపై సంబంధిత వివోఏలు, ఈనారీలతో, ఎస్.హెచ్.జి మెంబర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి, ఇంటరాక్ట్ అయ్యారు. ఇందులో భాగంగా వివోఏలు, ఈనారీలతో, ఎస్.హెచ్.జి మెంబర్లు ఎలాంటి జీవనోపాధులను చేసుకుంటున్నారు, ఎంటర్ప్రెన్యూర్ గా ఎలా ఎదగాలనుకుంటున్నారు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి అవకాశాలను ఉపయోగించుకోవలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, డిఆర్డీఏ ఏపిడి రాధారాణి, ఏపిఎం శివప్రసాద్, వివోఏలు, ఈనారీలతో, ఎస్.హెచ్.జి మెంబర్లు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం రూరల్ మండలంలోని సుశీల రెడ్డి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి పలువురు లబ్ధిదారులను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతి నెలా ప్రజల ఇంటి వద్దకే చేరి పెన్షన్లు అందించడం మన ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలపట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయి. అలాగే యువ నాయకుడు నారా లోకేష్, కూడా ప్రజల అభ్యున్నతికి, ముఖ్యంగా కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, బుగ్గయ్య చౌదరి, జిల్లా టిడిపి కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కృష్ణమోహన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవిబడులతో ఎంతో ప్రయోజనం

**-వేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉచిత వేసవి బడులు పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ పేర్కొన్నారు. మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు మాళప్ప సాయికళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 28 సంవత్సరాలుగా పేద విద్యార్థులకు



వేసవిబడి వారధిలా నిలిచిందని కొనియాడారు. వేసవికాలంలో పేద విద్యార్థులు ఎండలో నీటి గుంతలలో చెడు వ్యసనాలలో భాగస్వాములు కాకుండా ఆటపాటలతో కంప్యూటర్, కరాటే, యోగ, డ్రాయింగ్ తదితర విద్యలలో రాణించాలని పిలుపునిచ్చారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేటర్స్ అధినేతలు నాగరత్న, మోహన్ కుమార్, ఎంసీ గంగాధర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీధర్ గౌడ్, విశ్రాంత స్కూల్ అసిస్టెంట్ రామకృష్ణ, సింగర్ గాజుల సినా, శంకర్ నాయక్, మునిస్వామి, ఆర్వీ మెలోడీస్ కళాకారులు వసంత రాజు, శారద, రామకృష్ణ, శీనా తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరులో ఘనంగా నిర్వహించిన 140వ మే డే దినోత్సవం

ప్రజాభూమి, పుట్లూరు.




పుట్లూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 140 వ మే డే సందర్భంగా జండా ఎగరవేస్తూ మేడేను ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి, డి, పెద్దయ్య మాట్లాడుతూ 1886 మేడే 1,చికాకో నగరంలో 8, గంటల పని దినం కోసం పోరాటం చేసి అమరుల త్యాగాలతో సాధించుకున్న హక్కును కాపాడుకుందాం, 18-16 గంటల బానిస బతుకుల నుండి ఎనిమిది గంటల హక్కు సాధించుకోవటానికి కార్మికులు చిందించిన రక్తం ఈ ఎర్రజెండా! ఇప్పుడు 12 గంటలపని దినాన్ని వ్యతిరేకించండి, 8 గంటల పని హక్కును రద్దు చేసే కుట్రను తిప్పి కొడదాం, కార్మిక హక్కుల ప్రమాణాలను పెంపొందించడానికి మరియు వాటి అమలును మెరుగుపరచడానికి బదులుగా, ఈ కొత్త చట్టాలు భారతదేశంలోని విస్తృత కార్మిక వర్గాన్ని ఒక రకమైన 'కార్పొరేట్ జంగిల్ రాజ్'కు, అంటే యజమానుల నిర్బంధ నియంతృత్వానికి గురిచేస్తున్నాయి. ఎనిమిది గంటల పని దినం అనేది ఇకపై విశ్వవ్యాప్త హక్కు కాదు; కాంట్రాక్ట్ పని మరియు గిగ్ ఎకానమీ కాలంలో అది ఇప్పుడు ఒక విలాసంగా మారిపోయింది. పని గంటలు పెరగడం వల్ల అదనపు వేతనం రాకపోగా, అది కేవలం శ్రమ దోపిడీకి మాత్రమే దారితీస్తోంది. యూనియన్ల ఏర్పాటు ఇప్పుడు గతంలో కంటే కష్టతరమైంది, సామూహిక బేరసారాల శక్తి పూర్తిగా క్షీణించింది, అదే సమయంలో యజమానులు ఉద్యోగులను ఎప్పుడైనా తొలగించే అధికారాన్ని పొందారు. ఈ కొత్త 'బానిసత్వ చట్టాల' అమలు, అమెరికా-ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య యుద్ధం వల్ల తలెత్తిన ఆకస్మిక ఆర్థిక సంక్షోభం మరియు అంతరాయాలతో ఏకకాలంలో జరిగింది. ఇంధన సంక్షోభం కారణంగా అనేక పరిశ్రమలు ఉత్పత్తిని తగ్గించడం లేదా మూసివేయడం ప్రారంభించాయి. కార్మికుల నిరసనలను మాత్రం పాశవిక బలంతో అణచివేయడానికి ప్రయత్నిస్తోంది. పెట్టుబడిదారీ ప్రపంచంలో ప్రాథమిక కార్మిక హక్కులను సాధించుకోవడానికి మరియు ఒక క్రమబద్ధమైన వ్యవస్థను నెలకొల్పడానికి అంతర్జాతీయ కార్మిక వర్గం దశాబ్దాల పాటు సాగించిన పట్టుదల కలిగిన పోరాటాలు, త్యాగాలు అవసరమయ్యాయి. ఎనిమిది గంటల పని దినం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థ ఇచ్చిన కానుక కాదు; అది 1886 మే నెలలో చికాగో హేమార్కెట్ అమరవీరుల సర్వోన్నత త్యాగం మరియు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కు. భారత కార్మిక వర్గ ఉద్యమం సాధించిన చారిత్రాత్మక విజయాలను తుడిచిపెట్టడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. విప్లవాత్మక కమ్యూనిస్టులు కాంట్రాక్ట్ కార్మికుల, ముఖ్యంగా యువత మరియు మహిళా కార్మికుల పోరాటాలను ఒక శక్తివంతమైన రాజకీయ ప్రవాహంగా మలచడం ద్వారా మరియు రైతులు, విద్యార్థులు, కార్మికుల మధ్య సేంద్రీయ సంఘీభావాన్ని పెంపొందించడం ద్వారా ఈ కుట్రను తిప్పికొట్టాలి. అని భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారా పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బాలు, పెద్దన్న, నడిపి నారాయణ, దేవరాజు, సత్య, పుట్లూరు నారాయణ, నారాయణ, ఓబులేసు, ఓబుళపతి, రాఘవేంద్ర, చంద్ర, రామాంజనేయులు, నల్లప్ప, బాలప్ప, ఓబయ్య చింతకుంట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో పోరాడుదాం -కార్మిక సంఘ నాయకులు పిలుపు

**-హిందూపురంలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలో సిఐటియూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మొత్తం 14 చోట్ల ఎర్రజెండాలు ఆవిష్కరించి కార్మిక సంఘీభావాన్ని చాటారు. మున్సిపల్ కార్యాలయం, సివిల్ సప్లై గోడౌన్లు, వ్యవసాయ మార్కెట్ హమాలీస్ మెయిన్ గేట్, ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్ హమాలీస్ యూనియన్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు చేపట్టారు. ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మూడు చోట్ల జెండాలు ఎగురవేసిన అనంతరం ఇందిరా పార్క్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి వి.ఆర్. రాము హాజరై మాట్లాడారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు సాగించిన చారిత్రక పోరాటాల స్ఫూర్తితోనే మే డే ఆవిర్భవించిందని




తెలిపారు. కార్మికుల హక్కుల కోసం అనేక మంది నాయకులు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని, పని గంటలను పెంచే చర్యలు కార్మిక వర్గానికి అన్యాయమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ యూనియన్ అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు కిరణ్, శ్రీరాములు, రామాంజనప్పు, సహాయ కార్యదర్శులు రంగనాథ్, చంద్ర, కృష్ణమూర్తి, వినోద్, మహిళా నాయకురాళు ఈశ్వరమ్మ, గంగరత్నమ్మ మహేశ్వరమ్మ, మెడికల్ రెప్స్ యూనియన్ నేతలు సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు కల్పన, జానకి, రాజమ్మ, జబీనా, బీబీజాన్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు రామాంజి, ప్రసాద్ తదితరు లు పాల్గొన్నారు. పారిశ్రామిక వాడలో...తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పారిశ్రామికవాడలోని ఎస్ బిఐ సర్కిల్ లో ఘనంగా మేడే జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మికులంతా తమ హక్కులను కాపాడు కోవడం కోసం పోరాటాలు కొనసాగించాలన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, ఎస్.యు.సి.ఐ నాయకులు అశోక్, పవర్ గేర్ కార్మిక సంఘం నాయకులు తిప్పేస్వామి, రోల్వేల్ కార్మిక సంఘం నాయకులు హనుమంత రాయుడు, బాలాజీ రెడ్డి, మహబూబ్ బాషా, చిన్నప్పయ్య, విప్రో కార్మిక సంఘం నాయకులు వీరబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల సౌకర్యాల డి ఎం ఎఫ్ నిధుల ద్వారా రూ.50 లక్షల వ్యయంతో, ఏ పి ఇ డబ్ల్యు ఐ డి సి ఆధ్వర్యంలో నిర్మించిన హాస్టల్ గదులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



స్థానిక కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల సౌకర్యాల అభివృద్ధి కోసం డి ఎం ఎఫ్ నిధుల ద్వారా రూ.50 లక్షల వ్యయంతో, ఏ పి ఇ డబ్ల్యు ఐ డి సి ఆధ్వర్యంలో నిర్మించిన హాస్టల్ గదులను శుక్రవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి ప్రారంభించడం ఆనందంగా ఉందిన్నారు. గతంలో ఈ కళాశాలను సందర్శించినప్పుడు అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారించి, త్వరలో రీనోవేషన్ చేపడతామని ప్రభుత్వం తరఫున ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాము. ఇది మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పాఠశాల, ఉన్నత విద్యలో ఆధునిక సాంకేతికతను తీసుకువచ్చి విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నారు. అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యా రంగం, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలో చదివించి ఉన్నత అవకాశాలను అందుకునేలా ప్రోత్సహించాలి. మహిళా విద్యాభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ కె.సి.సత్యలత, ఏపిఇ డబ్ల్యు ఐ డి సి అధికారులు, పార్టీ నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలి

**-పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం**

**-మున్సిపల్ కమిషనర్, బాలయ్య పీఏ బాలాజీ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కార్మికులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించినప్పుడే ఆ సంస్థ పురోభివృద్ధి సాధిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అందజేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అందులో పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం కార్మిక దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిఐటియూ, ఏఐటియూసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో కమిషనర్ పాటు బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ రాఘవేంద్రలు పాల్గొన్నారు. సిఐటియూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియూ జెండాను అవిష్కరించారు. అదే విధంగా ఎఐటియూసి జెండాను అవిష్కరించి, పలువురు కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా వారు మాట్లాడుతూ, సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా సమాజ నిర్మాణం లో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాన వేతనం, కార్మిక హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ఉద్యమాల రూపంలో తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు కిరణ్, శ్రీరాములు, రామాంజనప్ప, సహాయ కార్యదర్శి రంగనాథ్, చంద్ర, కృష్ణమూర్తి, వినోద్, మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ, గంగారత్న, మహేశ్వరమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు. ఎఐటియూసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బండి ఆనంద్ రాజు, వినోద్ కుమార్, డిఎంసి గంగులయ్య, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణే ఎస్.డి.పి.ఐ పార్టీ లక్ష్యం

**-సభ్యత్వం నమోదు ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రజాస్వామ్య పరిరక్షణతో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంగా సమాన అవకాశాలు కల్పించడమే సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ధర్మపురం ముబారక్ ఫంక్షన్ హాలు లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల హక్కులు, సమానత్వం, ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి ఒక ఉద్యమమని తెలిపారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడం, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ, ప్రతి ఇంటికి పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పరుస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ, ప్రతి ఇంటికి పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటా కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు, కరపత్రాల పంపిణీ, ప్రజలతో చర్చలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 50 కుటుంబ సభ్యుల పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ సభ్యులు ఫయాజ్ అహ్మద్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఖారీ అమ్జద్ అలీ, సభ్యులు షేక్ మహమ్మద్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

# కూలీ డబ్బులు ప్రతినెలా ఇవ్వకపోతే జీవనం ఎలా సాధించాలి

**-ప్రత్యేక అధికారి ముందు ఉపాధి హామీ కూలీల ఆందోళన**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ప్రతినెలా కూలీ డబ్బులు ఇవ్వకపోతే కుటుంబ జీవనం ఎలా చేయాలని కూలీలు ప్రత్యేక అధికారి ముందు వాపోయారు. శుక్రవారం హిందూపురం మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ మండలంలో పలు అభివృద్ధి పనులను పరిశీలన చేయడంతో పాటు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి దామోదరమ్మతో కలిసి పాల్గొన్నారు. తొలుత హిందూపురం రూరల్ మండలం పూలకుంట పంచాయితీలో సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం చాలా అవసరమని తెలిపారు. పూలకుంట సమీపంలో జలధార - జల హారతి కార్యక్రమంలో భాగంగా చెరువు తూముల కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు అందులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే పనులు జరుగుతుండగా ఈ పనులను ప్రత్యేక అధికారి పరిశీలన చేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం అధికారిణి లలితను ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం కూలీల లక్ష్యం ఎంత ఉంది, ఎంతమంది పనిచేస్తున్నారన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలను పెంచే విధంగా చర్యలు తీసుకొని, ప్రతికూలికి పనులు కల్పించే విధంగా చూడాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా జలధార - జలహారతి పనులు చేస్తున్న కూలీలను కలిసి సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కూలీలు ప్రతినెలా కూలీ డబ్బులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఎక్కువ కూలీ డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని అధైర్య పడాల్సిన అవసరం లేదని, ప్రతి పైసా కూడా నిధులు మంజూరైన వెంటనే కూలీల ఖాతాల్లోకి జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతోపాటు మండల వ్యాప్తంగా వివిధ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ దామోదరమ్మకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయితీ కార్యదర్శులతో పాటు మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
శనివారం 02 మే 2026

# సాగునీటి సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు

- రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించడమే మా ప్రథమ కర్తవ్యం
- తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో సాగునీటి వ్యవస్థకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని, కోమన్నూతల, వెలిదండ్ల పంప్ హౌస్‌లలో ఉన్న మోటార్ల మరమ్మతుల కోసం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి అడిగిన వెంటనే కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ 16 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల తో మాట్లాడుతూ నీటి సమస్యను ఒక వారం లేదా పది రోజుల్లో ఈ మరమ్మతులు పూర్తి చేసి, సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుం టాము అని ఆయన అన్నారు.రామన్నూతల పల్లె పంప్ హౌస్‌లో దొంగతనం జరిగిన వస్తువులను మళ్ళీ అమర్చి, దాన్ని కూడా త్వరలోనే ప్రారంభిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గుణకనపల్లె పంప్ హౌస్ పనులను పర్యవేక్షించడం జరిగిందన్నారు. అది వ్యక్తిగత కారణాల వల్ల గతంలో నిలిచిపోయింది అని, కానీ ఇప్పుడు ఆ పనులను పూర్తి చేసి డిపార్ట్‌మెంట్‌కు అప్పగించ నున్నాం అన్నారు. ముబ్బుచింతలపల్లిలో గతంలో తరలించిన మోటార్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, 15 రోజుల్లో నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం అని ఆయన తెలిపారు. రాచకుంటపల్లిలో ఇప్పటికే ఒక మోటార్ ఏర్పాటు చేయడం జరిగిం దని, మిగిలిన ఆరు మోటార్లను కూడా మరమ్మతు లకు పంపించడం జరిగిందన్నారు.?పిబిసి కాలువలో గతంలో జరిగిన మట్టి పనుల లోపం వల్ల నీటి ప్రవాహం ఆలస్యం అవుతోంది అన్నారు. దాన్ని సరిదిద్ది అలవలపాడు, వేంపల్లి, మొగమేరు ద్వారా రామిరెడ్డిపల్లి రైతులకు నీరు అందించడానికి ప్రయత్నిస్తున్నాం అని తెలిపారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు కానీ, రైతు సమస్యల పరిష్కారానికి గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు అన్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడం, అరటిసాగు పెరగడం వల్ల నీటి డిమాండ్ పెరిగింది అన్నారు. మేము ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించి రైతులకు నీరు అందించి రైతులకు అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం, ఈదురుగాలులతో అన్నదాతలకు భారీ నష్టం

### రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలో అకాల వర్షం, ఈదురు గాలులుకు అన్నదాతలకు అపార నష్టం వాటిల్లిందని రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు అరటి, మామిడి, జొన్న, పంటలు భారీగా దెబ్బతి న్నాయి అని , పంటలు దెబ్బతిన్న రైతులను వెంటనే ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందించాలని, వెనువెంటనే హార్టికల్చర్, రెవిన్యూ అధికారులకు పంట నష్టం తీవ్రతను క్షేత్రస్థాయి లో పరిశీలించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని కలెక్టర్ ను కోరినట్టు ఎంపీ తెలిపారు .దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనాలు సేకరించమని ఆదేశాలు జారీ చేశామని ఎంపీ అవినాష్ రెడ్డికి తెలిపారు.

## ఘనంగా మాజీ చైర్మన్ రసూల్ 60వ జన్మదిన వేడుకలలో వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని వైయస్ జయమ్మ పార్కులో మాజీ చైర్మన్ రసూల్ 60వ జన్మదిన వేడుకలను మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, దూదేకుల సంఘ అధ్యక్షుడు పక్రుద్దీన్, టైలర్ల సంఘ అధ్యక్షుడు బాదుల్లా లు ఏర్పాటుచేసిన కేకును మాజీ చైర్మన్ రసూల్ కట్ చేసి పంపిణీ చేశారు. అంత ముందుగా రసూల్ ను వైకాపా నాయకులు పూలహారాలతో సత్కరించి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్లు మాట్లాడుతూ రసూల్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. అంతకుముందుగా వైయస్ విజయమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, దాసరి ఈశ్వరయ్య,కొంగనపల్లె మురళి, సోపాల వీరా, అంజనప్ప, చలపతి, వెంకటపతి, మాజీ కౌన్సిలర్ బ్రాహ్మణపల్లి మహేష్, కనక, గంగిరెడ్డి, జయరాములు, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన అర్బన్ సిఐ శ్రీరామ్



ప్రజాభూమి,పులివెందుల

కార్మికులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలుస్తామని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ అన్నారు. మేడే సందర్భంగా స్వతంత్ర శాస్త్రవేత్త,డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివ శంకర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ శ్రీరామ్, ఎంపీడీఓ కృష్ణమూర్తి , మారుతీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ చక్రపాణి, ఏ ఓ రామాంజినేయ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టేట్ సెక్రెటరీ అల్లం రంగనాయకులు రాయల్, భవన నిర్మాణ కార్మికుల సంఘం మాజీ అధ్యక్షుడు ఆలమూరు పెద్ద వీరయ్య తదితరులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ నా మిత్రుడు స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్ ( డాక్టర్ ఆర్ఎస్ఎస్) ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మని, ఆయన సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలన్నారు. నగిరిగుట్ట ప్రాంతం ప్రశాంతంగా ఉంది కదా అని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడు తూ పారిశ్రామిక యుగం తర్వాత అతి పెద్ద మార్పు మే డే అని, 8 గంటల పని దినం, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, పనికి తగ్గ వేతనం వంటి వాటి కోసం పోరాడి విజయం సాధించిన రోజు మే డే అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలే నిది అని పేర్కొన్నారు. సమాజంలో పని ప్రదేశాల లో ఇతరులతో వ్యవహరించేటప్పుడు గౌరవ ప్రదంగా, సభ్యతతో ప్రవర్తించడం వల్ల వ్యక్తిగత సంబంధాలు మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో మన విలువను పెంచుతాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు పెద్ద వీరయ్యను సన్మానించారు . మహిళా కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అంతకుముందుగా వారు ఏర్పాటు చేసిన వస్త్రాల ను సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రణీత్ రాయల్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు




ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పులివెందుల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుభాన్ భాష, సీనియర్ ఎలక్ట్రిషన్ లు ఓబులేసు, శివప్ప, రాము లు ఎలక్ట్రిషన్ సోదరులతో కలిసి కార్మికుల జెండాను ఆవిష్కరించారు.కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రతి ఒక్క కార్మికునికి ప్రపంచ కార్మికుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సుభాన్ భాష మాట్లాడుతూ శ్రామిక కర్షక కార్మిక రెక్కల కష్టం వెలకట్టలేనిదని, కార్మికులందరూ ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. అలాగే లేబర్ కార్డు లో లేని వారు లేబర్ కార్డులులకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు ఎలక్ట్రిషన్లకు సూచించారు. రాష్ట్ర సభ్యత్వం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించిన దాసరి చిద్విలాస్



ప్రజాభూమి,పులివెందుల

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పులివెందులకు చెందిన దాసరి చిద్విలాస్ 598 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండవ ర్యాంకు లో నిలిచాడు. పులివెందల పట్టణానికి చెందిన దాసరి సురేష్ బాబు- దాసరి శాంతిల రెండవ కుమారుడు చిద్విలాస్ విజయవాడలోని శ్రీ చైతన్య పాఠశాల (గోశాల) లో విద్యను అభ్యసిస్తున్నాడు. మొన్న వెల్లడించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో 598 /600 అత్యధిక మార్కులు సాధించాడు. అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో ర్యాంక్ సాధించిన చిద్విలాస్ ను పలువురు అభినందించారు.

## నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం

### -- మేడే వేడుకల్లో సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు

### -- సిపిఎం కార్యాలయం వద్ద ఘనంగా మేడే వేడుకలు



మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి :-కార్పొరేటర్లకు రెడ్ కార్పెట్ పరిచి, కార్మికులను అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు (నల్ల చట్టాలను) రద్దు చేసే వరకు పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కన్వీనర్ పి. శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం మే డే సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం, మదనపల్లె పట్టణంలోని సిపిఎం కార్యాలయం నందు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. కార్మికులను అణిచివేసేందుకు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి దాని స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు ఇంకా అట్టడుగు స్థాయికి వెళ్లిపోతారని, ప్రశ్నించే తత్వం కోల్పోతారని, ఉద్యోగ భద్రత ఉండదని, క్షణక్షణం భయంతో బ్రతుకీడ్చాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. కావున కార్మికులందరూ ఏకమై ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కార్మికులు తమ గళాన్ని వినిపించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ప్రభుత్వాలు కార్మికులను అణగదొక్కేందుకు మొండిగా నిర్ణయాలు చేస్తే కార్మికులందరూ ఏకమై ఉవ్వెత్తున ఎగిసి పడుతారని, ఆ మంటల్లో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు కాలి బూడిదౌతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సీఐటీయు జిల్లా అధ్యక్షుడు హరిశర్మ, ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ, చల్లా జయబాబు, అఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదల ముంగిటకే పెన్షన్లు

### ప్రజల ఆశీస్సులే మాకు కొండంత బలం

### పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ లైన్ లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్ర మం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్వయంగా పాల్గొని, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో ప్రతి నెల 1వ తేదీ వచ్చిందంటే చాలు, మన అవ్వాతాతలకు, దివ్యాంగులకు అది ఒక పండుగ రోజు అని ఆయన అన్నారు. గతంలో పింఛన్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేద ని, కానీ ఇప్పుడు తెల్లవారుజామునే ఇంటి తలుపు తట్టి పింఛన్ సొమ్మును చేతికి అందిస్తుంటే వృద్ధుల మోములో ఆనందం వెల్లి విరుస్తుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ?వృద్ధులు, వికలాంగుల ముఖాల్లో కనిపిస్తున్న ఈ చిరునవ్వే ప్రభుత్వానికి నిజమైన ఆశీర్వాదమని ఆయన అన్నారు. సచివా లయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడటమే తమ బాధ్యతని ఆయన తెలిపారు. అలాగే వార్డులలో ఏవైనా సమస్యలు ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నందలూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

### నిరుపేదల ముఖాల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమి, నందలూరు: నందలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రాజంపేట అగ్రికల్చర్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలనే లక్ష్యంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కట్టా సుబ్రహ్మణ్యం, నాయకులు మోడపోతుల రాము, గంధంశెట్టి గంగాధర్, గుండు సురేష్, జయచంద్ర రెడ్డిలతో పాటు వీఆర్వో మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో 'ఏవీయస్ ఓరియంటల్ హైస్కూల్' ప్రభంజనం..

### మండలంలోనే తృతీయ స్థానం!





ప్రజాభూమి, ఒంటిమిట్ట: పదవ తరగతి ఫలితాల్లో కొత్తమాధవరం గ్రామంలోని ఏవీయస్ ఓరియంటల్ హైస్కూల్ విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని చాటారు. మండల స్థాయిలోనే ఈ పాఠశాల మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. ఈ ఘనవిజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవ్వారు వర ప్రసాద్ గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ, కఠిన శిక్షణతో పాటు విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలే ఈ విజయానికి పునాది అని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కులు చూస్తే వారి కష్టం స్పష్టంగా కనిపిస్తోంది. కాటాబత్తిన సౌధామిని 573 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. కాటాబత్తిన జోష్న 555 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. వాసి శశిప్రియ 547 మార్కులు సాధించి మెరిసింది. వీరితో పాటు పాఠశాల విద్యార్థులందరూ దాదాపు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన ఉపాధ్యాయ బృందాన్ని మరియు తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## భాకరాపేటలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ



ప్రజాభూమి, సిద్ధవటం: కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య అన్నారు. సిద్ధవటం మండలం భాకరాపేట మరియు దాని పరిసర ప్రాంతాలలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మరియు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావుల ఆశయాలకు అనుగుణంగా ఈ పంపిణీ చేపట్టారు. రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, మాజీ శాసనమండలి సభ్యులు బత్యాల చెంగల్రాయుడు ఆదేశాల మేరకు నాయకులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లను భారీగా పెంచారని, దీనివల్ల వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎంతో ఊరట లభిస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి కడితం రామ మోహన్ నాయుడు, యువ నాయకుడు పుత్తా శివానంద, పెద్దపల్లి పంచాయితీ కార్యదర్శి సుధీర్ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వయసు పైబడిన వారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి -కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్



ప్రజాభూమి, సిద్దవటం: వయసు పైబడిన ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ, తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీ నరసమ్మ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దవటం మండలం టక్కోలి గ్రామంలో పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా జనూ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ.. వృద్ధులు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ఉన్నవారు ఆరోగ్య సమస్యలు తలెత్తకముందే పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారికి హ్యాండ్ ఎక్స్‌రే తీయించి తగు సూచనలు ఇచ్చారు. గర్భవతులకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి, సూపర్వైజర్ మౌలాలి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్తలు ఉమామహేశ్వరి, అరుణ, ఆశా వర్కర్లు ఆరోగ్యమ్మ, కృష్ణవేణి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కనుమలోపల్లి మానసా దేవి ఆలయంలో పౌర్ణమి వేడుకలు -మహిళల ప్రత్యేక పూజలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారి సమీపాన గల కనుమలోపల్లి శ్రీ మానసా దేవి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని పసుపు, కుంకుమలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వీరయ్య మాట్లాడుతూ.. అమ్మవారికి పంచామృతాభిషేకం, మంగళహారతులు మరియు విశేష పూజలు వైభవంగా జరిగాయని తెలిపారు. ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ.. సిద్ధవటం మండలంలో వెలసిన ఈ పుణ్యక్షేత్రం ఎంతో మహిమగలదని, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆయురారోగ్యాలతో విరాజిల్లుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిద్ధవటంలో ఘనంగా మే డే

### కార్మిక హక్కుల కోసం పోరాడాలని పిలుపు



ప్రజాభూమి, సిద్ధవటం: మే డే సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన సిద్ధవటం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భవనాసి వెంకటపతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ, శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా కార్మికుల బతుకులు మారలేదని, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 02 మే 2026

# మేడే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

## -మేడే వేడుకలలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్.



ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.

మేడే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకై కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కోరారు. శుక్రవారం సత్యవేడు పట్టణంలోని బస్టాండు,పోస్ట్ ఆఫీస్ , ఎంపీడీవో కార్యాలయం ఎదుట మరియు మండలంలోని కన్నవరం,మదనంబేడు,పేరడం గ్రామాలలో కార్మిక సంఘ నాయకులు,కార్యకర్తలు,కార్మికులు సిఐటియు నాయకులు మెలుగు రమేష్ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ మేడే కార్మిక వర్గ పోరాట దినం అన్నారు. 1886లో చికాగోలో కార్మికులు తమ విలువైన రక్తాన్ని చిందించి 8 గంటల పని దినాన్ని హక్కుగా సాధించుకున్నారని తెలిపారు. ఈ హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురై కార్పొరేట్ సంస్థలు కార్మికుల శక్తిని విపరీతంగా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్మిక దోపిడి రూపాలను కార్మిక వర్గం గుర్తించకపోవడంతో ఎక్కువ పని గంటలు తప్పనిసరి అని కార్మికుడే భావించేలా సామాజిక స్థితిని అభద్రత భావాన్ని నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలు కల్పిస్తున్నాయన్నారు. దీంతో పోరాడి కార్మిక వర్గం సాధించుకున్న హక్కును కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా సవరించాల్సిన అవసరం లేకపోయినప్పటికీ కార్మిక శ్రమను కార్పొరేట్ సంస్థలు మరింత దోచుకునేలా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ఇంతకుముందు ఉన్న చట్టాలనే కొనసాగించాలని,కార్మిక చట్టాలు సంఘటిత అసంఘటిత రంగాల్లో ఒకే విధంగా అమలు చేయించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే నన్న విషయాన్ని ఇప్పటి పాలకవర్గం గుర్తు ఎరిగేలా కార్మిక వర్గాలు ఐక్యంగా బలమైన పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యదర్శి తిరుమలరెడ్డి, గ్రీన్ అంబాసిడర్ సంఘ కార్యదర్శి మునస్వామి, మండల వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి కిష్టయ్య, సరస్వతి ఆటో యూనియన్ కార్యదర్శి పన్నీర్, పయని, మరియు సెల్వం శేఖర్ సుశీల రాము ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుని సన్నిధిలో భరతనాట్య నృత్య నివేదన - శివ్ నాట్య కళానిలయం విద్యార్థుల అద్భుత ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి తిరుచానూరు.

తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు భారతీయు సాంప్రదాయు నృత్యరీతులలో భరతనాట్యం అత్యంత ప్రాచీనమైన, శాస్త్రీయ ప్రాముఖ్యత కలిగిన నృత్యరూపం. భావం, రాగం, తాళం సమన్వయంతో కూడిన ఈ నృత్యం ద్వారా భక్తి, సాంస్కృతిక విలువలు ప్రతిబింబిస్తాయి. ఈ నేపథ్యంలో తిరుచానూరు శివ నాట్య కళానిలయం విద్యార్థులు పరమేశ్వరుని సన్నిధిలో గజ్జెలు కట్టుకొని భక్తి భావంతో నృత్య నివేదన చేశారు. శాస్త్రీయంగా అభ్యసించిన అడుగులు, హస్తముద్రలు, అభినయంతో దేవదేవునికి అర్పించిన ఈ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. నృత్య గురువు శ్రీమతి సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు భరతనాట్యం యొక్క సౌందర్యాన్ని, శాస్త్రీయతను ప్రతిబింబించేలా అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుణామలి రూపేష్ బాబు, చైర్మన్, (తిరుణామలి శాలివాహన ట్రస్ట్) పాల్గొని విద్యార్థులను అభినందించారు.

శిష్య బృందం: భవిష్య రెడ్డి, భాను కార్తికేయ, చాతుర్య, నిక్షిత, వందిత, యక్షిత, రేణుశ్రీ, చైత్రిక, హిమవర్షిణి, ధన్విక, రుత్విక, విజయ్ కుమార్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు, నాగరాజు రెడ్డి బిజెపి ఉపాధ్యక్షులు, భూపాల్ ఆచారి ఓబీసీ మోర్చా మండలాధ్యక్షులు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.ఈ నృత్య నివేదన భక్తి, సాంప్రదాయం, శాస్త్రీయ నృత్య సౌందర్యం కలిసిన అద్భుత ఆధ్యాత్మిక అనుభూతిని భక్తులకు అందించింది.

# స్వర్ణరథంపై సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య కటాక్షం

## గోవింద నామస్మరణల మధ్య దివ్య దర్శనానందం



ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం స్వర్ణరథోత్సవం భక్తి వైభవంతో అద్భుతంగా జరిగింది. సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆశీనురాలై భక్తులకు దివ్య కటాక్షం ప్రసాదించారు. ఆలయంలో వైదిక కార్యక్రమాల అనంతరం అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని శాస్త్రోక్తంగా స్వర్ణరథంపై ప్రతిష్ఠించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో స్వర్ణరథం సంచరించగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ప్రత్యేకంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అపార భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేష ఆకర్షణగా నిలిచింది. కర్పూర హారతులు సమర్పిస్తూ అమ్మవారి దివ్య దర్శనంతో భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎస్ ఈ నరసింహ మూర్తి, ఏఈఓ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ చెంగల్ రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చలపతి తదితర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామికి అపర భక్తురాలైన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 296వ జయంతి



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ఉన్న పద్మావతి పరిణయు మండపంలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది.ముందుగా శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి తిరుమల మాడవీధుల గుండా ఊరేగింపుగా నారాయణగిరి ఉద్యానవనాల్లోని పద్మావతి పరిణయ మండపానికి చేరుకున్నారు. అనంతరం టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల కళాకారులు గోష్ఠిగానం నిర్వహించారు. ఇందులో వెంగమాంబ రచించిన వివిధ సంకీర్తనలను ఆలపించి భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తారు.ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి స్వామీజీ అనుగ్రహ భాషణం చేశారు. తరిగొండ వెంగమాంబ సజీవ సమాధి మహిమను వివరించి, భగవన్నామస్మరణ ద్వారా మానవుడు మోక్షాన్ని పొందగలడని తెలిపారు. "ఓం నమో వెంకటేశాయ" మంత్ర జపం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, పరిపూర్ణ ఆనందాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. తిరుమల వంటి దివ్యక్షేత్రానికి రావడం పూర్వజన్మ సుకృతఫలమని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఎస్టేట్ ఆఫీసర్ సువర్ణమ్మ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.వెంగమాంబ బృందావనంలో పుష్పాంజలి తిరుమలలోని తరిగొండ వెంగమాంబ బృందావనంలో టీటీడీ అధికారులు, వెంగమాంబ వంశీకులు పుష్పాంజలి ఘటించి భక్తి శ్రద్ధలతో నివాళులు అర్పించారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన.... టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి

తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని.. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేని విధంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4 వేలు, వికలాంగులకు 6000, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 10000, 15000 ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు19వ వార్డులో లబ్ధిదారులకు పింఛన్లు సొమ్మును స్థానిక పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను సొమ్ములు అందించామన్నారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుందని, కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం.. అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు ఒకేసారి పెంచి ఇవ్వడంతో పాటు, మూడు నెలల పాత బకాయిలు ఇచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని శ్రీకాళహస్తి పట్టణం ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతుందో ప్రజలు చూస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిస్తే మరింత వేగంగా అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపీనాథ్, మధు, సురేష్, తులసమ్మ, అమరావతి, ద్రాక్షాయిని, చెంచయ్య లోకేష్, కార్తీక్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు !

## లేబర్ కోడ్లు రద్దు చేయండి దాసరి జనార్ధన్.



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మండల కేంద్రమైన కేవీబి పురంలో మే డే సందర్భంగా సిఐటియు జెండాను ఎగరవేసి ఘనంగా140వ మేడే ఉత్సవాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా అంగన్వాడి, ఆశ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కేవీబీపురం లో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎగరవేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేశ్వరి ఎగరవేశారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్, రాజేశ్వరి లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకునే మేడేను నేడు పాలకవర్గాలు కార్మికులకు వెన్నుపోట్లు కూడాస్తూ పని గంటలు పెంచుతూ శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం పెట్టుబడిదారుల లాభాల కోసం జీతాలు పెంచకపోగా ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 నుంచి 12 గంటలకు పెంచే విధంగా శాసనాలు చేయడం దారుణం అన్నారు. కార్మికుల యొక్క శ్రమను దోచుకోవడానికి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఎనిమిది గంటల పని విధానాన్ని క్రమంగా రద్దు చేసే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ అధినేతలు కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ మరోవైపు కార్మికులకు పెంచాల్సిన జీతభత్యాలపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. స్వాతంత్ర పోరాటానికి ముందు నుంచి బ్రిటిష్ వారితో కొట్లాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్లుగా మార్చివేసి కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలకు, ఆశాలకు వేతనాలు పెంచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊరిస్తున్నాయని తెలిపారు. ఆ సంఘటిత రంగానికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు పూర్ణమ్మ కృష్ణవేణి మునేశ్వరి శివ శంకరి, జ్ఞానమ్మ. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భార్గవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మే డే సెలవు దినం అయినా పెన్షన్ పంపిణీ ఆగదు , రేణిగుంట తెలుగు తమ్ముళ్లు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తెలుగుతమ్ముళ్ల చేతుల మీదుగా భవన కార్మికుడికి పూలమాలతో సత్కరించి పెన్షన్ అందజేశారు. అనంతరం రేణిగుంటలో బజార్ వీధి, అన్నదాన సత్రం పురవీధుల్లో, ఇంటి



ఇంటికి వెళ్లి ,, అధికారులు, తె,దే పా,నాయకులు లబ్ధిదారులకు పింఛన్అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పుష్ప నాధన్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్లు, ప్రతి నెల ఒకటో తేదీ క్రమంతప్పకుండా, అందిస్తోందని తెలిపారు. అవ్వ ,తాతల, వికలాంగుల ముఖంలో కనిపిస్తున్న సంతోషమే , తెలుగుదేశం కూటమిప్రభుత్వానికి అసలైన పండుగని తెలుగు తమ్ముళ్లు ఉన్నారు .పెన్షన్ లబ్దదారులను అడుగు అడుగున ఆత్మీయంగా పలకరిస్తూ, ప్రజలకు,కూటమి ప్రభుత్వాశీ, పెన్షన్ ఫలాలు,ఆశీస్సులు మరువలేనివి, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఈవోపీఆర్డి ప్రభురావు, వీఆర్వో దిలీప్ తెలుగుదేశం పార్టీటౌన్,క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదన్ , పట్టణ అధ్యక్షుడుమా భాష,మైనార్టీ నాయకులు నవాబ్ , అంబికా పతి, విద్యసాగర్. ఏలుమలైరెడ్డి. ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ - అర్హులకు నేరుగా అందిన సహాయం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి పార్లమెంట్ పరిధిలోని తిరుపతి నియోజకవర్గం ఇంజన్ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా పనబాక లక్ష్మి మాట్లాడుతూ పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తిరుపతి అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర నాయకులు చందన స్రవంతి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, విజయకుమార్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, మన్యం శ్రీనివాసులు, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, వార్డ్ నాయకులు జలగం ఆనంద్, రాజారం, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వైయస్సార్సీపి నేతలు శుభాకాంక్షలు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

పదవ తరగతి పరీక్ష ఫలితాలు గురువారం వెలువడంతో కె వి బి పురం మండలంలో 10 పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులం దరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్, మండల పార్టీ కన్వీనర్ గవర్ల కృష్ణయ్య మరియు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అంజూరు పాఠశాలలో చదివే ధనుష్ 578 మార్కులు సాధించి మండల ఫస్ట్ రావడం సంతోషమని, అదే పాఠశాలలో సూర్య 574 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానం సంపాదించడం, రాగిగుంట పాఠశాలలో చదివే భవ్య శ్రీ 573 మార్కులు సాధించి తృతీయ స్థానం సంపాదించడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు.

# ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం. (మే డే ర్యాలీ, ఎర్రజెండా కు వందనం)



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వరదయ్యపాలెం బస్ స్టాండ్ ఆవరణలో మే డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు సత్యవేడు డివిజన్ కార్యదర్శి బుర్రా కృష్ణమూర్తి నేతృత్వం వహించారు. ముందుగా ఎర్రజెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించి, తమ హక్కుల కోసం నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశం లో బుర్రా కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. 8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాన్ని రూ.30 వేలుగా నిర్ణయించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు.కార్మికుల సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, పని ప్రదేశాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమం సందర్భంగా కార్మికులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు ప్రతీక మే డే - (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్ కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న గౌరవప్రదమైన రోజు మే డే అని పేర్కొన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి కార్మికుడు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాడని, వారి కృషి ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కాపాడడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, కనీస వేతనాలు, సురక్షిత పనివాతావరణం, సామాజిక భద్రత వంటి అంశాల్లో మరింత శ్రద్ధ అవసరమని సూచించారు. ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ ఎల్లప్పుడూ కార్మికుల సమస్యలపై స్పందిస్తూ, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం, గౌరవం కోసం అందరూ కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మే డే సందర్భంగా ప్రతి కార్మికుడు తన హక్కులను గుర్తుంచుకుని, సమానత్వం, న్యాయం సాధనకు కృషి చేయాలని కోరుతూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కతం తొక్కిన కార్మిక లోకం

## శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య



ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని ఘనంగా 140 వ మేడే ఉత్సవాలు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ స్సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మురళి మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల అద్వర్యం లో ఎర్రతోరణాల అలంకరణల తో ఎనిమిది గంటల పని ముద్దు పన్నెండు గంటల పని విధానం వద్దు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మిక హక్కుల ను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నశించాలనే నినాదాలతో కార్మికులు హోరెత్తించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం 12 గంటల పని దినాన్ని పునర్ ఆలోచించుకొని కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత, సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు తమీమ్, ధర్మేంద్ర, వీధి విక్రయదారుల సంఘం నాయకులు జనార్ధన్,, మురళి,, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హరి, జాన్ సివిల్ సప్లై హమాలిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు గిరి, రుక్కు, దయాకర్ నాయుడు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మేడే కార్మికుల దినోత్సవం

## కార్మికులను సన్మానించిన తలపా దామోదరం రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులను సన్మానించి వారికి దుస్తులను ప్రధానం చేసి వారికి మే డే శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ సౌకర్యవంతంగా వారి వారి అవసరాలు తీరుతున్నాయి అంటే కార్మికుల కష్టాల ఫలితమేనని, కార్మికులు దేశాభివృద్ధిలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్,మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆదరువుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్!

### -లక్కమనేని మధుబాబు,డా.యం.ఉమేష్ రావు



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి

చాలీచాలని ఆదాయంతో కుటుంబ అవసరాలకు తగినంత ఖర్చు పెట్టుకోలేని పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎంతో ఆదరువుగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణం, 18 వ వార్డు, జయరాం రావు వీధిలో 'పేదల సేవలో – ప్రజా ప్రభుత్వం' పేరిట శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వ సిబ్బందికి తోడుగా ఎన్డీయే కూటమి నాయకులు ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తూ, పది గంటలల కెల్లా 75% పైగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారని తెలిపారు. ఈ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి రూ. 2,720.67 కోట్లు విడుదల చేసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం 'సంక్షేమ ప్రభుత్వం' అని మరోసారి నిరూపించబడిందని కొనియాడారు. గత ఎన్నికలలో ఎన్డీయే కూటమి అత్యధిక స్థానాలను గెలుచుకొని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ఇప్పటి వరకు రూ. 63,158 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో పేదలకు పంపిణీ చేసిన సంక్షేమ ప్రభుత్వం ఇది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు, రైతాంగానికి నీటికొరత లేకుండా చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : -ఎమ్మెల్యే పులివర్తి నాని..!

### మూలపల్లి సాగునీటి పథకానికి భూమి పూజ చేసిన పులివర్తి నాని..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు రైతాంగానికి నీటి కొరత లేకుండా చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని మన



ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. చంద్రగిరి మండలంలోని కందులవారిపల్లి,చిన్నరామాపురం, రంగంపేట పంచాయతీల పరిధిలోని చెరువులను , కళ్యాణి డ్యాం జలాశయంతో హంద్రీనీవా జలాలను అనుసంధానం చేస్తున్నారు. అందులో భాగంగానే చిన్న రామాపురం పంచాయతీ పరిధిలోని కనితిమడుగు చెరువు వద్ద మూలపల్లి సాగునీటి పథకానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. హంద్రీనీవా జలాలు చెరువులకు అనుసంధానం చేస్తే చుట్టుపక్కల ప్రాంతాలలో బావులలో,బోర్లలో నీటి కొరత ఏర్పడదు... రైతాంగానికి , త్రాగునీరుకు కొదవవుండదు అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ప్రజల కష్టాలను తీర్చే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం ... ఎప్పుడు ఈ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం అని స్థానిక రైతులు, ప్రజలు తెలిపారు.

## ఏర్పేడు మండలం మేర్లపాక ఎస్సీ కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. పలువురు కూ టమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు. సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు. శివశంకర్ రెడ్డి. గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి



గురవారెడ్డి. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు. మోహన్ నాయుడు, గాలి కృష్ణవేణి, బాబు నాయుడు గుడిమల్లం దేవాలయం చైర్మన్ బత్తల గిరి నాయుడు. పిఏసిఎస్ చైర్మన్ మహేష్ రెడ్డి పూల హేమాషి గుణాయాధవ్, కేకే రమణ, రాచేటి సుబ్రమణ్యం,నరసింహులు నాయుడు, శివారెడ్డి ,వెంకటస్వామి,కేశినేని సుబ్రమణ్యం, కృష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి,సురేష్, మునిరెడ్డి, చంద్ర, సుధాకర్ రెడ్డి, మునీశ్వర్, సత్యం, నారాయణ, వెంకయ్య, మణి, గిరిధర్ రెడ్డి, చలపతి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు , అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో పెరిగిన ప్రతిభ శ్రీచైతన్య విద్యార్థుల విజయం ఒక ప్రభంజనం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

కృషిని విత్తనంగా వేస్తే, విజయం అనే ఫలితాన్ని సాధించవచ్చు అన్న వాక్యానికి నిదర్శనంగా శ్రీకాళహస్తిలోని శ్రీ చైతన్య పాఠశాల పదవ తరగతి విద్యార్థులు లీలా ప్రియ మరియు దీక్షశ్రీ 600 మార్కులకు గాను 594 మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించి వారి ఘనతను నిరూపించారు. ఇటీవల మార్చిలో జరిగినటువంటి పదవ తరగతి పరీక్షలకు 175 మంది శ్రీ చైతన్య విద్యార్థులు హాజరుకాగా, 101 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా రావడం పాఠశాల గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కృషి, పట్టుదల,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం అన్నీ కలిసి గొప్ప ఫలితాలను అందించాయి. పట్టుదలతో సాగిన ప్రతి అడుగు విజయానికి దారితీస్తుందని, అది కుటుంబానికి గర్వకారణం గాను,సమాజానికి ప్రేరణగా, గొప్ప భవిష్యత్తుకు ఆరంభంగా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో స్థానిక చైతన్య స్కూల్ ప్రిన్సిపల్స్ సుకన్య నిరోషా., డీన్ త్రివేణి, రమేష్ మరియు సురేంద్ర, ఇన్చార్జులు వంశీ, చెంగయ్య మరియు శ్రీహరి, కోఆర్డినేటర్ బాలాజీ,పదవ తరగతి ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మే డే శుభాకాంక్షలు - అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈరోజు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేసి పని గంటలు, మహిళలకు ప్రసూతి సెలవులు, ఉద్యోగస్తులకు కార్మికులకు సాధారణ సెలవులు, వైద్య సెలవులు , బాల కార్మిక నిషేధం,భీమా సౌకర్యం వైద్య సౌకర్యాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ గారు. ఈ ప్రపంచంలో కార్మికుల కోసం లేబర్ పార్టీని పెట్టినటువంటి ఏకైక నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. లేబర్ పార్టీ స్థాపించి ఆ పార్టీ తరపున కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గున్నయ్య ఉపాధ్యక్షులు ఆనంద్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య ట్రెజరర్ శ్రీహరి సంయుక్త కార్యదర్శి రామ్మూర్తి, రిటైర్డ్ ఎంప్లాయిస్ నియోజకవర్గ అధ్యక్షులు బి నాగరాజు . ఎంప్లాయిస్ యూనియన్ కోఆర్డినేటర్స్ రామయ్య చిరంజీవి. మరియు ఆర్టీసీ ఎంప్లాయిస్ రమణయ్య జగన్నాథం పోలీస్ శాఖ నుండి వేలూరు కృష్ణయ్య మరియు వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ నూతన కార్యాలయశీ ప్రారంభం

### కార్యకర్తలకు అందుబాటులో ఉంటా, మండల అధ్యక్షుడు వై. చెంచు రామానాయుడు




ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని శ్రీకాళహస్తి--తడ ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న ఓ కాంప్లెక్స్ లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు వై. చెంచు రామానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంట్ ఇంచార్జ్ పనబాక లక్ష్మి, సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు నరసింహ యాదవ్, సత్యవేడు మాజీ శాసన సభ్యురాలు హేమలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, అనంతరం కార్యాలయంలో కూర్చొని కార్యకర్తలతో ముచ్చటించారు. పార్టీ బలోపేతం ప్రజా సమస్యల పరిష్కారం భవిష్యత్ కార్యక్రమాలపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు సత్యవేడు నియోజకవర్గంలోని బి ఎన్ కండ్రిగతో సహా ఏడు మండలాల టీడీపీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సహకారంతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే కేంద్రంగా ఈ కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు మాజీ గ్రంథాలయ శాఖ చైర్మన్ తుమ్మల కన్నయ్య నాయుడు, భూపయ్య వెంకటాచలం, ముని చంద్ర నాయుడు, రవి నాయుడు, రాజేంద్ర నాయుడు, బెల్లంకొండ రామచంద్రయ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి రహిత తిరుపతి లక్ష్యం - కొత్త టెస్ట్ కిట్లతో పోలీసుల కఠిన చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లాలో గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణను చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనకు నాలుగు అంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు, కాలనీలు, గ్రామాల్లో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తూ యువతలో చైతన్యం పెంచుతున్నారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, పదే పదే నేరాలకు పాల్పడుతున్న 16 మందిని గుర్తించి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయగా, వారిలో 12 మందిని జైలుకు పంపారు. ఇటీవల నూతనంగా గంజాయి వినియోగదారులను గుర్తించేందుకు ప్రత్యేక మెడికల్ టెస్ట్ కిట్లను ప్రవేశపెట్టి జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్లకు అందజేశారు. టెస్టుల్లో పాజిటివ్‌గా వచ్చిన వారి ద్వారా గంజాయి సరఫరా మార్గాలపై సమాచారం సేకరించడంతో పాటు, వినియోగదారుల్లో మార్పు తీసుకురావడానికి కౌన్సెలింగ్, పునరావాస చర్యలు చేపడుతున్నారు. పదే పదే టెస్టుల్లో పాజిటివ్‌గా వచ్చే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత అవసరమని, అనుమానాస్పద సమాచారం ఉంటే 1972, 112 నంబర్లకు సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు), ఐ రామకృష్ణ (తిరుమల), శ్రీనివాస్ (క్రైమ్స్), ఎస్బీ డిఎస్పీ గీతా కుమారి తదితరులు పాల్గొన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు, అవగాహన, పునరావాసం అనే మూడు దిశల్లో ముందుకు సాగుతూ తిరుపతిని గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ సంకల్పబద్ధంగా పనిచేస్తోంది.

## ఇళ్ల దొంగతనం కేసు ఛేదన -- ఇద్దరు అరెస్ట్, రూ.15 లక్షలకుపైగా సొత్తు స్వాధీనం




ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు పట్టణంలోని మురకంబట్టు ఇందిరమ్మ కాలనీ పరిధిలో 24-04-2026న జరిగిన ఇళ్ల దొంగతనం కేసును చిత్తూరు తాలూకా పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సి. బాలాజీ నివాసంలోకి చొరబడి తలుపులు, బీరువా పగలగొట్టి బంగారు నగలు, వెండి వస్తువులు, నగదు దొంగతనం చేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తరుణ్ పహ్వా, ఎస్‌డీపీఓ వెంకటనారాయణ పర్యవేక్షణలో సి.ఐ రామచంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా 01-05-2026న పెనుమూరు క్రాస్ సమీపంలో నమ్మే రామాంజనేయులు (27), నూరుల్లా (29)లను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన అలవాటు నేరస్తుడు కాగా, ఇతనిపై సుమారు 24 కేసులు నమోదు ఉన్నాయి. ముద్దాయిల నుంచి సుమారు 100.71 గ్రాముల బంగారు నగలు, 119.5 గ్రాముల వెండి వస్తువులు, రూ. 1,00,000 నగదు, బజాజ్ పల్సర్ 180 సీసీ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ సుమారు రూ. 15,25,000గా అంచనా వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆస్తి రక్షణ తమ ప్రధాన బాధ్యత అని, నేరస్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజల ముంగిటికే అన్ని సౌకర్యాలు. ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందిస్తున్న డిజిటల్ డోర్ నెంబర్లతో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను వారి ముంగిటికే అందిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. క్యూఆర్కోడ్ తో అనుసంధానమైన డిజిటల్ డోర్ నంబర్ల ఏర్పాటు పై కచ్చాపి ఆడిటోరియం లో నోడల్ ఆఫీసర్స్, మాస్టర్ ట్రైనర్లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ అనంతపురం రీజియన్ పరిధిలోని 36 మున్సిపాలిటీ లకు సంబంధించిన ప్రతినిధులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్ల వలన ప్రజలందరికీ ఎంత మేలు జరుగుతుంది అన్నారు. దీని వలన ప్రజలకు సంబంధించిన అన్ని సేవలు వారి ముంగిటికే అందే అవకాశం ఉందన్నారు. నోడల్ ఆఫీసర్లు, మాస్టర్ ట్రైనర్లు ప్రతి యు ఎల్ బి లో చక్కగా పనిచేసి మంచి ఫలితాలు వచ్చేలా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిడిఎంఏ కార్యాలయం అధికారులు చంద్రమౌళి రెడ్డి, ప్రవీణ్, మేఘన, డిసిపీ ఖాన్, ఏసీపీ పార్వతిప్రియ, వివిధ మున్సిపాలిటీ లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి ఏఐటియుసి ఆధ్వర్యంలో 140వ మేడే కార్యక్రమం..!

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ సురేష్ కుమార్..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి ఏఐటియుసి ఆధ్వర్యంలో 140 వ మేడే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే డ్రైవింగ్ చేసే ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రతి డ్రైవర్ లైసెన్స్ తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని యాత్రికులను దురుసుగా ప్రవర్తించకుండా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పలు సూచనలు తెలియజేశారు. అదేవిధంగా ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పైన అనేక బారాల మోపుతున్నారని,పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోళ్లు ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఆవేదన గురవుతున్నారు. కార్యక్రమంలో శ్రీరాములు టి.రవిచంద్రన్ జె . బాలకిషోర్, పి.రామారావు, పరంధామరెడ్డి, రమేష్, గోపి, పి.చిరంజీవిరెడ్డి, ఆర్.రామకృష్ణ వాసు. సురేష్. ఖాదర్ బాషా మోహన్ రెడ్డి, ఏఐటియుసి చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జి కె వై రాజా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మిట్ట గంగమ్మ దేవాలయ గర్భాలయ విమాన గోపురం శంకుస్థాపన చేసినఎమ్మెల్యే పులివర్తి నాని..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి పట్టణంలో వెలసిన శ్రీ మిట్ట గంగమ్మ దేవాలయ గర్భాలయ విమాన గోపురంనకు శుక్రవారం శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, ఆలయ ఛైర్మెన్, ధర్మకర్తల మండలి సభ్యులు. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న గర్భగుడి విమానగోపురంకు



స్థానికులతో కలసి భూమిపూజ నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్,ధర్మకర్తమండలి , కూటమి నాయకులు, కార్యకర్తలు , భక్తులు పాల్గొన్నారు.

## అగరాల పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినఎమ్మెల్యే పులివర్తి నాని..!

**-- ప్రతీ నెల 1వ తేదీ క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం..**

**-- పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

మే 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా చంద్రగిరి మండలం పరిధిలోని అగరాల పంచాయతీలోఅధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 1వ తేదీ వృద్ధులు, వికలాంగులు,



వితంతువులు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. అగరాల పంచాయతీలో పింఛను పంపిణీ కార్యక్రమంతో పాటుగా పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి మండలంలో అధికారుల సహాయ సహకారాలతో 100% పింఛను పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కష్టాలను, సమస్యలు తెలిసినవారు కాబట్టే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేయడం జరిగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బడి పిలుస్తోంది" విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి దయాకర్



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

మే నెల ఒకటో తేదీ న ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి దయాకర్ దుర్గి పేరి, రాజుల పాలెం, పల్లం హరిజనవాడ, పల్లంపేట ప్రాథమిక పాఠశాల నందు "బడిపిలుస్తోంది" బడి ఈడు పిల్లల



నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పించుచున్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఉత్తమమైన మౌలిక సదుపాయాలు, రుచికరమైన మరియు శుచికరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం కింద టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, మూడు జతల యూనిఫాం, బెల్ట్, షూస్, రెండు జతల సాక్స్, డిక్షనరీ, స్కూల్ బ్యాగ్ లు విద్యార్థులకు సరఫరా చేయబడుచున్నది. సాంకేతిక విద్యను స్మార్ట్ టీవీ ల ద్వారా, ఐ ఎఫ్ పి ల ద్వారా విద్యార్థులకు అందించబడుచున్నదని తెలియజేశారు. కావున ఏర్పేడు మండల విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే నమోదు చేయించాల్సినదిగా ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి దయాకర్ తెలియజేశారు.

## కార్మికులను సన్మానించిన తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులను సన్మానించి వారికి దుస్తులను ప్రధానం చేసి వారికి మే డే శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ సౌకర్యవంతంగా వారి వారి అవసరాలు తీరుతున్నాయి అంటే కార్మికుల కష్టాల ఫలితమేనని, కార్మికులు దేశాభివృద్ధిలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్,మునికృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో మే డే (అంతర్జాతీయకార్మికుల) దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటలో వాడవాడల మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1న కార్మికుల హక్కులు, త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకునే రోజు. 1886 మే 1న అమెరికాలోని షికాగోలో '8 గంటల పని దినం' కోసం జరిగిన చారిత్రాత్మక సమ్మె, హేమార్కెట్ దురదృష్టకర సంఘటనల ఫలితంగా మేడే ఆవిర్భవించింది. కార్మిక సంఘాల పోరాటాల స్ఫూర్తితో, 1889లో మే 1ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించారు. కార్మికుల శ్రమను గౌరవిస్తూ, వారి హక్కుల కోసం చేసే పోరాటాన్ని గుర్తుచేస్తూ, ప్రపంచవ్యాప్తంగా మేడేను ఐక్యత దినంగా జరుపుకుంటారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి మాట్లాడుతూ మే డే ప్రపంచ కార్మికులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని మేడే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని 44 లేబర్ చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా తీసుకువచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరుబాటికి సిద్ధం కావాలని ఎనిమిది గంటల పని విధానం అలాగే కనీస పనికి కనీస వేతనం మహిళలను రాత్రి పూట పని చేయించడం మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు దిగబడతామని వారన్నారు. ఈ కార్యక్రమం రేణిగుంట గ్రామపంచాయతీ ఆఫీస్ నందు మరియు ఐ ఎం ఎఫ్ ఎల్ బేవరేజ్ గోడౌన్ నందు తారకరామ నగర్. అల్లిమెట్ట. నేతాజీ కాలనీ రేణిగుంట ముఠా సర్కిల్ బస్టాండు. అంబేద్కర్ సర్కిల్. మరియు పద్మా నగర్ లో చాలా ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వైయస్ మణి ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు డి రజాక్, వి కార్తీక్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు రసూల్, సెల్వ, మోహన్ రెడ్డి భాను ,తరుణ్ భాను పంచాయతీ కార్మికులు సుబ్బరాజు ,చంద్రకళ ,పద్మా నగర్ కార్మికులు అమ్ములు శివగామి ,ఐఎంఎఫ్ఎల్ డిపో నాయకులు గురవయ్య ,చంద్రయ్య రవీంద్ర ,నేతాజీ కాలనీ శివకుమార్, ఆశీర్వాదం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## మే డే శుభాకాంక్షలు: సిపిఐ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప ఆనాడు పిలుపుమేరకు కార్మికులకు ఎనిమిది గంటలు పని దినాలు కల్పించాలని ప్రపంచ అగ్రరాజ్యమైన అమెరికా లోని చికాగో నగరంలో ఈ మేడే పుట్టింది మనదేశంలో అనేక రకాలుగా కార్మికులను హింసించి పెట్టుబడిదారుల దగ్గర పనిచేసే ఆడబిడ్డలు తమ బిడ్డలకు పాలు ఇవ్వాలని పెట్టుబడిదారులు సమయం కేటాయించారు ఈ నేపథ్యంలో భారత దేశంలో అభివృద్ధి చెందిన ఆనాటి బాంబే మహానగరంలో 1920లో ఏఐటియుసి జన్మించినది జన్మించినప్పుడు నుంచి ఈ రోజు వరకు కార్మికుల కోసం శ్రమజీవులు కోసం అదేవిధంగా దళిత గిరిజన పేద వర్గాల కోసం ఏకమై పోరాడుతున్న ఒకే ఒక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ సందర్భంగా తొట్టంబేడు మండలం ఎల్ఐసి కాలనీ ఈదులగుంట మేడే దినోత్సవాన్ని తొట్టంబేడు మండల సిపిఐ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సమితి సభ్యులు జె తులసి రాజన్ గారు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు గడిచిన పేదలకు ఇస్తామని చెప్పిన హామీలు వాటిలో ముఖ్యమైన హామీ నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు భూమి గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమి ఇస్తామని అధికారంలోకి వచ్చినది అధికారంలోకి వచ్చాక ఈ హామీని తుంగలో తొక్కింది కావున రాబోవు రోజులలో తొట్టంబేడు మండల పరిధిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇతర పేద వర్గాలను కలుపుకొని ఇళ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాడుతామని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో మాసారపు నరసింహారావు ఆవులమని వెంకటేశు సుబ్బమ్మ పరుశురామయ్య మనీ కత్తి పాల్గొనడం జరిగినది

## పదవ తరగతి పరీక్షల్లో ఫలితాలలో అద్భుత ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

**బహుమతులు అందజేత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆర్డీవో భాను ప్రకాష్ తో కలిసి ఊరందరు గ్రామంలోని వారి స్వగృహం నందు ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత



ప్రతిభ కనబరిచిన శ్రీకాళహస్తి మండలం, కుంటిపూడి గ్రామానికి చెందిన పాపిశెట్టి వేణుగోపాల్--సునీత దంపతుల కుమార్తె జస్మితకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జస్మిత 600 మార్కులకు గాను 598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంక్, జిల్లాలో ప్రథమ ర్యాంక్ సాధించడం గొప్ప గర్వకారణం. మున్సిపల్ హై స్కూల్ బాబు అగ్రహారం, జడ్పీ బాయ్స్ హై స్కూల్. తొండమనాడు పాఠశాలలకు చెందిన సాయి పూజిత మరియు మోహిత్ చరణ్ సాయి కూడా తమ ప్రతిభను చాటినందుకు వారిని, వారి తల్లిదండ్రులను కలసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులు అందజేసి, ("ముగ్గురు విద్యార్థులకు 3 సెంట్ల భూమి") ఇస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే వారి విద్యాభ్యాసానికి అవసరమైన పూర్తి సహాయాన్ని అందిస్తామని తెలియజేశాం. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, వారికి మరొక్కసారి అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గుండాల గంగమ్మ ఆలయ పునర్మాణానికి భూమి పూజ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గుండు మీద గుండు గుట్టలో వెలసిన గంగిరెడ్డిపల్లి గ్రామ దేవత గుండాల గంగమ్మ ఆలయం గర్భగుడి పునర్నిర్మాణానికి ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి,



మాజీ ఎంపీపీ అత్తూరు దామోదర రెడ్డి, యాదవ కుల పెద్దల చేతుల మీదుగా భూమి పూజ శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చరణ లతో శాస్త్ర బద్ధం గా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వంద సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉట్ల నెల గుండాల గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించడం తెలిపారు ఈ పూజా కార్యక్రమాలు ప్రతి యేటా గ్రామానికి చెందిన యాదవ లు, రెడ్లు కలిసి కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో వేట పొంగళ్ళు పెట్టి తమ మొక్కులు తీర్చుకునే వారు గత కొన్ని సంవత్సరాలుగా అమ్మ వారి ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి దీంతో యాదవ లు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కలిసి ఆలయం గర్భగుడి పునర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు అందులో భాగంగానే గర్భ గుడి భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బొడుగు లక్ష్మి పతి యాదవ్, బొడుగు మాజీ ఉప సర్పంచ్ బొడుగు వాసు యాదవ్, మరక జాని యాదవ్, బొడుగు వెంకట ముని, గుర్రాల ముని స్వామి, పోతా కృష్ణయ్య, ఆవుల రోసయ్య, బండారు రామకృష్ణయ్య, యం హరికృష్ణ, ముని శేఖర్ రెడ్డి,పి రవి రెడ్డి, కె సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైసీపీ నేత హరిప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### --దగ్గరుండి కేక్ కట్ చేయించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

### --శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన హర్షిత్‌రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

పాకాల మండలంకు చెందిన వైసీపీ నేత హరిప్రసాద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చంద్రగిరి నియోజక వర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన చేత కేక్ కట్ చేయించారు. తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి శుక్రవారం చేరుకున్న హరిప్రసాద్‌రెడ్డికి చెవిరెడ్డి కుటుంబీకులు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హరిప్రసాద్‌రెడ్డిని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుపతి రూరల్, రామచంద్రాపురం, పాకాల మండలాలకు చెందిన పలువురు నేతలు ఆయనకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## సి.ఆర్.ఎస్ ,లోఘనంగా మే డే వేడుకలు. నిర్వహించిన యూనియన్ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి: క్యారేజ్ రిపేర్ షాప్ (సి, ఆర్ ,ఎస్) ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రైల్వే కార్మిక సోదర, సోదరీమణుల సమక్షంలో మజ్దూర్ యూనియన్ నాయకులు, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సభ అధ్యక్షులు సదాశివరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మే డే ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, కార్మికుల కష్టాన్ని గుర్తించడం, సమాన హక్కులు, న్యాయం కోసం అవగాహన కల్పించడం, పని గంటలు, వేతనాలు, భద్రత వంటి అంశాలపై వివరించారు. మే డే అనేది కార్మికుల శ్రమను గౌరవించడానికి, వారి హక్కుల కోసం పోరాడిన వారిని స్మరించుకునే రోజు అని తెలిపారు. బ్రాంచ్ సెక్రటరీ శ్రీకాళహస్తి బాబు మాట్లాడుతూ, మే డే రోజు కార్మికుల పోరాటాలను గుర్తు చేసుకునే రోజు అని పేర్కొన్నారు. మే డే స్ఫూర్తితోనే భారతీయ రైల్వేలో ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ (ఏ ,ఐ ,ఆర్, ఎఫ్) మజ్దూర్ యూనియన్ స్థాపించబడినట్లు తెలిపారు.గత 100 సంవత్సరాలుగా రైల్వే కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతున్న ఏఐఆర్ఎఫ్, మజ్దూర్ యూనియన్ అనేక విజయాలు సాధించిందని పేర్కొన్నారు. బోనసులు, పే కమిషన్, డీఏ, ట్రావెలింగ్, ట్రాన్స్ఫోర్ట్, హెచ్ఆర్ఏ అలవెన్సులు, ప్రివిలేజ్ పాసులు, గ్రూప్ 'డి' నుంచి 'సి' వరకు పదోన్నతులు, క్యాడర్ రీస్ట్రక్చరింగ్, వర్క్‌షాప్ ఇన్సెంటివ్ స్కీమ్స్, మెరుగైన వైద్య సదుపాయాలు, రైల్వే క్వార్టర్స్, విద్యా రీయింబర్స్‌మెంట్, స్టాఫ్ బెనిఫిట్ ఫండ్ వంటి అనేక అంశాలు పోరాటాల ద్వారా సాధించామని వివరించారు.రైల్వే కార్మికుల కోసం 24 గంటలు అహర్నిశలు శ్రమించే ఏకైక సంస్థ మజ్దూర్ యూనియన్ అని తెలిపారు. "రైల్వే కార్మికుడిగా గర్విద్దాం -- దేశ ప్రగతికి పాటుపడదాం" అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "పోరాడితే పోయేదేమీ లేదు -- బానిస సంకెళ్లు తప్ప" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెక్రటరీ వెంకటరమణ, చైర్మన్ మునేయ్య, ట్రెజరర్ సుధీర్, ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ అదనపు డివిజన్ సెక్రటరీ రమేష్ బాబు, ట్రెజరర్ విజయ్, ఐఆర్టీఎస్ఏ సెక్రటరీ జయప్రకాశ్, ప్రెసిడెంట్ దినేష్ రెడ్డి, రైల్వే పెన్షనర్ అసోసియేషన్ సెక్రటరీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మజ్దూర్ యూనియన్ కార్యవర్గ సభ్యులు, చైర్మన్ సదాశివరెడ్డి, సెక్రటరీ బాబు ట్రెజరర్ ముని కుమార్, మునిరదయ్య, చంద్ర నాయక్, హేన్రిపాల్, దిలీప్, బీ.ఈ.సీ మెంబర్స్ నరేంద్ర, బాబు, దేవళం రాజేష్, చెంచయ్య,జావీద్, మణి మారన్,రమణారెడ్డి, భాష, రాంబాబు, శ్రీను, సురేష్,తులసీరామ్, మాల్యాద్రి, ఉమేష్, ఇంతియాజ్, హేమంత్, పవన్, వీర మహిళా కార్మికులు, మరియు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నాయుడుపేట లో నేటి నుంచే 'డిజిటల్ జనగణన'.. అపోహలు వీడి సహకరించండి: మున్సిపల్ కమిషనర్

**నెల రోజుల పాటు పట్టణంలో జనగణన సర్వే.. ఇంటింటికీ రానున్న అధికారులు**

**34 రకాల ప్రశ్నలతో సమగ్ర వివరాల సేకరణ పూర్తి పారదర్శకంగా డిజిటల్ విధానంలో ప్రక్రియ**

**సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడీలు సిద్ధం చేసుకోండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి**

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్



నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'జనగణన సర్వే' శుక్రవారం నేటి నుండి ప్రారంభమైంది. ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

డిజిటల్ పద్ధతిలో వివరాల సేకరణ : ఈసారి జనగణన ప్రక్రియను పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. గణనాధికారులు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల సంఖ్య, జీవన స్థితిగతులు, వసతులపై సుమారు 34 రకాల ప్రశ్నలు అడుగుతారని వివరించారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా, అధికారులకు బాధ్యతగా సరైన వివరాలు అందించి సహకరించాలని కోరారు.

సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడీల ప్రాధాన్యత : గత 15 రోజులుగా ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' చేసుకుని ఉంటే, ఆ ఐడీ నంబర్లను అధికారులకు అందజేయాలని సూచించారు. దీనివల్ల డేటా నమోదు ప్రక్రియ మరింత వేగవంతంగా మరియు పారదర్శకంగా జరుగుతుందని పేర్కొన్నారు. "ప్రజల సంఖ్య, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటేనే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు పక్కాగా రూపొందించబడతాయి. కాబట్టి ప్రజలు ఇచ్చే ప్రతి సమాచారం దేశాభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ప్రక్రియపై ఎటువంటి అపోహలు నమ్మవద్దు" అని కమిషనర్ స్పష్టం చేశారు. నాయుడుపేట పుర ప్రజలు తమ ఇంటి వద్దకు వచ్చే అధికారులకు గుర్తింపు కార్డులు పరిశీలించి, పూర్తి వివరాలు అందించి ఈ సర్వేను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సాయుధ దళాల పరేడ్ సమీక్ష - సిబ్బంది సంక్షేమంపై ఎస్పీ దృష్టి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సాయుధ దళ పోలీసుల పరేడ్‌ను సమీక్షించి, అనంతరం గ్రీవెన్స్ సెల్ (దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం అధికారులకు సూచనలు ఇచ్చారు.ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ వ్యవస్థలో ఏఆర్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని, అది శాఖకు వెన్నుముకలాంటిదని తెలిపారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు.సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, మెడికల్ సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. గ్రీవెన్స్ సెల్ ద్వారా సిబ్బంది సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా ఇదే క్రమశిక్షణ కొనసాగించాలని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), శ్రీనివాసరావు (సాయుధ దళం), డీఎస్పీ చంద్రశేఖర్, ఏఓ సురేష్ కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ పాండురంగ స్వామి ఆనంద అగ్నిగుండ ప్రవేశం



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

ముచ్చివోలులో పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే అగ్నిగుండ ప్రవేశం అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా జరిగింది. ఈ వేడుకకు సంబంధించి ఇక్కడ వేలాది మంది భక్తులు గోవింద నామస్మరణతో ముచ్చివోలు ప్రాంతం మారుమ్రోగింది. పాండురంగ స్వామి పట్ల తమకున్న అచంచలమైనవిశ్వాసాన్ని చాటుకున్నారు.. వ్రతం ఆచరించిన భక్తులు, పూజారులు మండుతున్న నిప్పులపై (అగ్నిగుండం) నడుస్తూ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు .ఇది చూసేవారికి ఒళ్ళు గగుర్పొడిచేలా, భక్తి భావాన్ని కలిగించేలా అనిపించిందని స్థానికులు తెలియ జేశారు.ఈ సందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించి, సేవలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా తీర్చిదిద్దారు.స్థానిక ముచ్చివోలు పండరి భజన బృందం చేసే భజనలు, కోలాటాలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి. వచ్చిన భక్తుల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం కోగిల మధు ఆధ్వర్యం లో నిర్వహించారు. ముచ్చివోలులో జరిగే ఈ పాండురంగ స్వామి ఉత్సవం స్థానికంగా చాలా ప్రసిద్ధి చెందింది. చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా, సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించడానికి తరలివచ్చారు.

## 10వ తరగతి ఫలితాల్లో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఘన విజయం



ప్రజాభూమి ప్రతినిధి గూడూరు

2026 పదో తరగతి ఫలితాల్లో గూడూరు శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడంతో అభినందన సభ ఏర్పాటు చేయడమైనది.కరస్పాండెంట్ ఎం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వెంకట లోకేష్ 583 మార్కులు, హర్షవర్ధన్ 580 మార్కులు, సాదియా భాను 580 మార్కులు, యాచన 574 మార్కులు, గణితజ్ఞశ్రీ 562 మార్కులు, భవ్య 551, షరీనా 550, గురు తేజస్విని 540, ఆయేషా సిద్దిక 528... మార్కులతో పాటుగా 550 ఆ పైన 7 మంది, 500 పైన 9 మంది విద్యార్థులు రికార్డు ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామిరెడ్డి దాతత్వంతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



ప్రజా భూమి ప్రతినిధి తడ

మండల పరిధిలోని అక్కంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రభంజనం సృష్టిం చారు. మండల స్థాయిలో మొదటి, మూడవ స్థానాలు కైవసం చేసుకున్నారు అధిక మార్కులు సాధించిన విద్యార్థులను టిడిపి తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి రెడ్డి అభినందించారు. వారి దాతత్వంతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు మండలంలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి 5000 రూపాయలు మూడవ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థికి 2000 రూపాయలు అదేవిధంగా పాఠశాలలో అధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలు అందించారు ఈ సందర్భంగా మురళి రెడ్డి మాట్లాడుతూ విద్యతో పేదరికాన్ని జయించవచ్చునని విద్య విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేస్తుందని విద్యార్థి దశనుండే క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మనోహర్ మండల విద్యాశాఖ అధికారి వేములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పదు మరో చికాగో ఉద్యమం - ఘనంగా మే 'డే'



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి

కార్మికుల శ్రమను దోచిపెడుతున్న కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మరో చికాగో ఉద్యమానికి సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. 140వ ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని శుక్రవారం నియోజకవర్గం వ్యాప్తంగా కార్మిక సోదరులు ఘనంగా జరుపుకున్నారు. శ్రమకు.. శక్తికి..పోరాటాలకు ప్రతీకగా నిలిచే ఎర్రజెండాను కార్మిక సోదరులు వాడవాడలా రెపరెపలాడించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. కార్మికుల హక్కుల సాధనలో సమిధలైన అమరవీరుల త్యాగ దినోత్సవాన్ని మేడేగా జరుపుకుంటున్నామనీ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద హమాలీల సమక్షంలో, గుడివీధిలో వేదాం ఆటో యూనియన్, సీఐటీయూ కార్యాలయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో, శ్రీకాళహస్తి ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో, తంగేళ్లపాలెం లారీ, టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తొట్టంబేడు, కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, బోనుపల్లి, చిట్టత్తూరు యువత ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. 8 గంటల పని విధానం కొనసాగింపు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పుల్లయ్య డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలనీ, అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కారం చేయాలనీ, హమాలీ బిల్డింగ్ వర్కర్స్ కు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి వేతనం రూ. 600 చేయాలనీ, పాత మహాత్మా గాంధీ చట్టాన్ని కొనసాగించాలని సూచించారు. కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరో చికాగో ఉద్యమానికి కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, గురునాథం, వెంకటేష్, రాజా, రాపూరు సుబ్రమణ్యం, వేణు, రేవతి, సౌజన్య, రాధమ్మ, లతా రెడ్డి, సుబ్రమణ్యం, చిట్టిబాబు, పెంచలయ్య, రమేష్, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా, వెలివేంద్రం, సి గురవయ్య, ప్రవల్లిక, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు

శనివారం 02 మే 2026



## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య -- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

- 'బడి పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం.
- ఏర్పేడు మండలంలో ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుదలే లక్ష్యం.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ ఆధ్వర్యంలో వినూత్నంగా "36 రోజులు -- 36 మండలాలు -- ఇంటింటికి ప్రచార రథం" కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం 7 వ రోజున, ఏర్పేడు మండలంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి ఘనంగా ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, విద్యార్థుల నమోదు పెంపుదలే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సమక్షంలో, ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు.





విద్యార్థుల విజయంపై గర్వం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో పదో తరగతి ఫలితాల్లో ద్వితీయ స్థానం సాధించడం గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థి కుటుంబాన్ని స్వయంగా సందర్శించి, వారిని తన నివాసానికి ఆహ్వానించి సత్కరించిన సందర్భంగా తల్లిదండ్రుల ఆనందం చూసి గర్వంగా అనిపించిందని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు మరియు సంబంధిత సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ బడులపై నమ్మకం పెంపుదలకు పిలుపు

విద్యాశాఖ మంత్రి బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యారంగంలో విశేష మార్పులు చోటుచేసుకున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ విద్య అందిస్తున్నాయని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారి వ్యాఖ్య

జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలు, క్రీడా మైదానాలు, నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

విశాల స్థాయిలో కార్యక్రమం విజయవంతం

ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఇందిరాదేవి, మండల విద్యాశాఖ అధికారులు ప్రేమలత,దయాకర్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ఉపాధ్యాయులు ఆది ,గురవారెడ్డి,తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏర్పేడు మండలంలో ఈ కార్యక్రమం విశాల స్థాయిలో విజయవంతంగా నిర్వహించబడటంపై స్థానికులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచుతామని అధికారులు తెలిపారు. ఈరోజు జరిగిన బడి పిలుస్తోంది కార్యక్రమం ను ఏర్పేడు మండలం నందలి దుర్గి పేరి, రాజుల పాలెం, పల్లం హరిజనవాడ, పల్లంపేట, రాజుల కండ్రిగ, చెల్లూరు, గోవిందవరం, మునగలపాలెం, రావిళ్ళవారికండ్రిగ, పాపా నాయుడు పేట పాఠశాలలందు నిర్వహించడం జరిగినది.

## "మే డే" స్ఫూర్తి తో కార్మికుల హక్కులను సాధించుకుందాం

### సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

140వ "మే డే" దినోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని సి.ఐ.టి.యు, సి.పి.ఎం. ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది , గూడూరు పట్టణంలో "మే డే" సందర్భంగా గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు దారా. కోటేశ్వర రావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. అనంతరం ప్రదర్శన ర్యాలీగా బయలుదేరి వివేకానంద రోడ్డు లోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం వద్ద, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష , కార్యదర్శులు ఎస్.డి. రఫీ, శేఖరా చారి, పుట్టా శంకరయ్య అధ్వర్యంలో జీఎస్ రాయల్ సెంటలర్లో మాలవ్య నగర్ సెంటలర్లో జెండా ఎగురవేశారు. పురపాలక కార్యాలయం నుండి వివేకానంద రోడ్డు మీదుగా పట్టణ ప్రధాన వీధుల్లో ప్రదర్శన నా బయలుదేరి ముత్యాల పేట రాజా వీధి వీధిగా కుమ్మరి వీధి హాస్పిటల్ రోడ్డు టవర్ క్లాక్ సెంటర్ చేరుకొని అక్కడ నుండి,తహసీల్దార్ కార్యాలయం కి చేరుకున్నారు. ఈ సందర్భంగా సి. ఐ.టి. యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. అజయ్ కుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను,చట్టాలను నేడు కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం కాలరా స్తుందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు కనీస వేతనాలు, అమలు కాకుండా, 8 గంటలు పని దినం అమలు జరగకుండా కార్మిక సంఘాలు పెట్టకుండా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. అన్ని రకాల నిత్యావసర ధరలు పెంచి,పేదలు,సామాన్యులు బతకలేని పాలన సాగిస్తున్నారాన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతులను.. సైతం రోడ్డున పడేసే చట్టాలు తీసుకొస్తుందన్నారు.... దేశాన్ని దోపిడీ దార్లుకు, పెట్టుబడి దారులకు దోచుకోవడానికి అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు.ఏదైతే పని గంటలు కోసం,కార్మిక.హక్కులు కోసం పోరాటం చేసి సాధించుకున్న ఫలితంగా ఏర్పడిన మేడే స్ఫూర్తితో హక్కులు సాధన కోసం,చట్టాలను కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని కార్మికుల లోకానికి పిలుపునిచ్చారు.... లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబాని,అధాని, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. కార్మికులంతా ఏకమై తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సి.ఐ.టి.యు ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ స్టాండ్, ఓజిలి ఆటో స్టాండ్, శివాలయం స్టాండు ఆదిశంకరా స్టాండ్ల (4) ఆటో స్టాండ్ లలో ఆటో అధ్యక్ష, కార్యదర్శులు,ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు పామంజి మణి ,బి.వి.రమణయ్య,సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్, కె.వి.పి.ఎస్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు అడపాల ప్రసాద్,ఎం బేటి చంద్రయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు గండి కోట మధు ,ఆర్.శ్రీనివాసులు, జిలానీ,బి. చంద్రయ్య ,మున్సిపల్ వర్కర్స్ నాయకులు మణెమ్మ , ఆశా వర్కర్స్ నాయకులు ఉష, ఎల్.ఐ.సి నాయకులు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక వర్గాల ఐక్యతను చాటేదే మే "డే"

### మే డే వేడుకల్లో రాక్‌వర్త్ కంపెనీ జనరల్ మేనేజర్ చల్లా మోహన్ బాబు.




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

కార్మిక వర్గాల ఐక్యతను చాటేది మేడే అని తిరుపతి జిల్లా శ్రీసిటీ రాక్‌వర్త్ కంపెనీ జనరల్ మేనేజర్ చల్లా మోహన్ బాబు అన్నారు.శుక్రవారం రాక్‌వర్త్ కంపెనీలో కార్మికులతో కలిసి కంపెనీ యాజమాన్యం మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ చల్లా మోహన్ బాబు మాట్లాడుతూ శ్రమజీవుల త్యాగాలను,సమాజ నిర్మాణంలో వారి పాత్రను గౌరవించే దినంగా ప్రతి ఏడాది మేడే ను నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే తొలిసారిగా భారత దేశంలో 1923లో మద్రాసులో హిందూస్తాన్ లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో మొదటిసారిగా మేడే నిర్వహించినట్టు ఆయన గుర్తు చేశారు.ఈ నేపథ్యంలోనే మే 1వ తేదీన మే డే గా ప్రకటించి ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది అన్నారు.అయితే 1886 మే 1న చికాగోలోని హే మార్కెట్‌లో కార్మికుల ప్రదర్శనపై పోలీసులు కాల్పులు జరపడం,అందులో కార్మికులు మరణించడం వల్ల ఈ రోజుకు ప్రాధాన్యత వచ్చింది అన్నారు.రాక్‌వర్త్ ఉత్పత్తి పురోగతి,లాభాలు వంటి సంస్థ అభివృద్ధికి పునాది కార్మికులేనని ఆయన స్పష్టం చేశారు.తదనంతరం మేడేను పురస్కరించుకొని ఉత్పత్తి రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన ఐదుగురు ఉద్యోగులకు రాక్‌వర్త్ ఏవీపీ శ్రీరామ్,హెచ్ఆర్ మేనేజర్ రమేషు,బాలాజీ తదితరులు అవార్డు ప్రధానం చేసి సత్కరించారు.అంతకు మునుపు కార్మికుల సంస్థ ప్రతినిధులు కేక్ కట్ చేసి మే డే వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.కార్మికుల సంక్షేమం కోసం కంపెనీ యాజమాన్యం కట్టుబడి ఉంటుందని సంస్థ ప్రతినిధులు స్పష్టం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

విడుదలైన ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో గూడూరు శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడంతో అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. కరస్పాండెంట్ ఎం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ 20 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వెంకట లోకేష్ 583 మార్కులు, హార్షవర్ధన్ 580 మార్కులు, సాదియా భాను 580 మార్కులు, యాచన 574 మార్కులు, గణితజ్ఞశ్రీ 562 మార్కులు, భవ్య 551, షరీనా 550, గురు తేజస్విని 540, ఆయేషా సిద్దిక 528... మార్కులతో పాటుగా 550 ఆ పైన 7 మంది, 500 పైన 9 మంది విద్యార్థులు రికార్డు ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సామాన్యులకు అండగా కూటమి ప్రభుత్వం

### పింఛన్ల పంపిణీలు ఎమ్మెల్యే వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు నియోజకవర్గంలో ప్రతినెల 16 కోట్ల 57 లక్షల 43 వేల రూపాయలు పెన్షన్ల ద్వారా ప్రభుత్వం అందిస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పర్యటించారు లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ 200 రూపాయలు ఉన్న పెన్షన్ 2000 రూపాయలకు అప్పట్లో పెంచింది చంద్రబాబు నాయుడు అని గత వైసీపీ ప్రభుత్వంలో 1000 రూపాయలు పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 3000 ఉన్న పెన్షన్ 4000 చేసి ఇస్తునామనీ తెలిపారు పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్, నాయకులు వెంకటేశ్వరరాజు, రహీం ,సురేంద్ర ,పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా మే డే వేడుకలు.

### - మే డే స్ఫూర్తి తో కార్మికుల హక్కులను కాపాడుకోవాలి.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడు కోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్‌లు పేర్కొన్నారు. 140వ మే డే దినోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని సీపీఐ, ఏ.ఐ.టి.యు.సి నాయకులు ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. మే డే సందర్భంగా గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ, సాధు పేట సెంటర్, పాత బస్టాండ్ , 24 సొసైటీ కార్యాలయం పక్కన, బైపాస్ కూడలి, గాంధీ నగర్, కోర్టు సెంటర్ , తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు 15 జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను,చట్టాలను నేడు కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం కలరాస్తుందన్నారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా, 8 గంటలు పని దినం అమలు జరగకుండా కార్మిక సంఘాలు పెట్టకుండా కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. అన్ని రకాల నిత్యావసర ధరలు పెంచి పేదలు,సామాన్యులు బతకలేని పాలన సాగిస్తున్నారాన్నారు. దేశానికి అన్నంపెట్టే రైతులను సైతం రోడ్డున పడేసే చట్టాలు తీసుకొస్తుందన్నారు. దేశాన్ని దోపిడీ దార్లుకు, పెట్టుబడి దారులకు దోచుకోవడానికి అనుగుణంగా పాలన సాగిస్తుందన్నారు. ఏదైతే పని గంటలు కోసం,కార్మిక.హక్కులు కోసం పోరాటం చేసి సాధించుకున్న ఫలితంగా ఏర్పడిన మేడే స్ఫూర్తితో హక్కులు సాధన కోసం,చట్టాలను కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు.- అనంతరం ఏ. ఐ.టి. యుసి జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ .మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందన్నారు.




## మేడే వేడుకలలో సి ఐ టి యు జిల్లా కార్యదర్శి అంగీర్ పుల్లయ్య



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

మేడే స్ఫూర్తితో హక్కుల పరిరక్షణకై కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అంగీర్ పుల్లయ్య కోరారు. శుక్రవారం బుచ్చినాయుడు కండ్రిగ మండలం లోని , బస్టాండు నుండి మండలంలోని పోలీస్ స్టేషన్ బజారు మీదుగా పెట్రోల్ బంక్ వరకు డబ్బులు వాయిద్యాలతో సిఐటియు నాయకులు సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఊరేగింపుగా ఘనంగా సిఐటియు ఎర్రజెండాను ఆవిష్కరించి మేడే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ మేడే కార్మిక వర్గ పోరాట దినం అన్నారు. 1886లో చికాగోలో కార్మికులు తమ విలువైన రక్తాన్ని చిందించి 8 గంటల పని దినాన్ని హక్కుగా సాధించుకున్నారని తెలిపారు. ఈ హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురైహూ కార్పొరేట్ సంస్థలు కార్మికుల శక్తిని విపరీతంగా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం సహాయక కార్యదర్శి నలుగురి రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కార్మిక దోపిడి రూపాలను కార్మిక వర్గం గుర్తించకపోవడంతో ఎక్కువ పని గంటలు తప్పనిసరి అని కార్మికుడే భావించేలా సామాజిక స్థితిని అభద్రత భావాన్ని నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలు కల్పిస్తున్నాయన్నారు. దీంతో పోరాడిహూ కార్మిక వర్గం సాధించుకున్న హక్కును కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రస్తుతం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా సవరించాల్సిన అవసరంహూ లేకపోయినప్పటికీ కార్మిక శ్రమను కార్పొరేట్ సంస్థలు మరింత దోచుకునేలా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు

## ఉచిత విద్యుత్ పథకం - చేనేత మరియు మరమగ్గ కార్మికుల ఇంటింట విద్యుత్ వెలుగులు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

చేనేత మరియు పవర్‌లూమ్ రంగాలకు బలమైన మద్దతు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఉచిత విద్యుత్ పథకం"ను అమలులోకి తెచ్చింది,ఈ పథకం ద్వారా చేనేత కార్మిక కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు, పవర్‌లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతుంది. 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 2588 చేనేత కుటుంబాలకు మరియు 1208 మరమగ్గ కార్మికుల కుటుంబాలకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం కల్గింది. చేనేత మరియు పవర్‌లూమ్ రంగాలు గ్రామీణ ఉపాధి, సంప్రదాయ నైపుణ్యం, కుటుంబ ఆధారిత జీవనోపాధి మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారాలు. ఈ రంగాల్లో పనిచేసే కుటుంబాలు ఉత్పత్తి వ్యయం, మార్కెట్ ఒత్తిడి, ముడి సరుకు ధరల పెరుగుదల, విద్యుత్ చార్జీల భారం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సమయంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఉచిత విద్యుత్ పథకం నేతన్నలపై పడుతున్న ఖర్చు భారం తగ్గించి, వారి వృత్తి కొనసాగింపుకు బలమైన తోడ్పాటును అందించనుంది. ఈ పథక అమలు పైన జిల్లా వ్యాప్తంగా చేనేత మరియు మరమగ్గ కార్మికులు ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు.కి తమ కృతజ్ఞతలు తెలియచేశారు. వివిధ కారణాల వల్ల ఎవరికైన ఈ పథక లబ్ధి పొందలేని చేనేత మరియు మరమగ్గ కార్మికులు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి వారి కార్యాలయం,తిరుపతిని సంప్రదించగలరు అని తెలిపారు.

## ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గూడూర్ ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద నియోజకవర్గం లో డ్రైన్లు మరియు పిడబ్ల్యూఎస్ కొరకు 60 లక్షలు మంజూరు చేసిన ప్రధాన మంత్రి కి,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, పంచాయతీ రాజ్ మినిస్టర్ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు-- శాసన సభ్యులు మరియు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్. మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పలు గ్రామాలలో పర్యటించినపుడు ప్రజలు డ్రైన్లు, త్రాగు నీటి సమస్యలను నా దృష్టికి తెలుపుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి తెలిపిన వెంటనే ముఖ్యమంత్రి పీఎంఏ జీవై కింద నిధులు మంజూరు చేశారు. గూడూరు మండలం - చెమిర్తి పంచాయతీ నందు డ్రైన్ల కొరకు - 20 లక్షలు చిల్లకూరు మండలం -పల్లమాల పంచాయతీ లో పైప్ లైన్, మరియు డ్రైన్ కొరకు 20.00లక్షలు

వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం పంచాయతీ నందు జజ డ్రైన్ల కొరకు -20.00 లక్షలు చిట్టమూరు మండలం - ఉప్పలమర్తి పంచాయతీ నందు ప్లాంట్, సోలార్ లైట్స్, డ్రైన్ ఏర్పాటకు - 20.00 లక్షలు నియోజకవర్గం లో డ్రైన్ మరియు పిడబ్ల్యూఎస్ కు 60 లక్షలు మంజూరు చేసిన ప్రధాన మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మినీ కళ్యాణ మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

అభివృద్ధికి కృషి చేసే మంచి కమిటీ సభ్యులను పలు ఆలయాలకు ఎంపిక చేయడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు గూడూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దాతల సహకారంతో నిర్మిస్తున్న మినీ ఫంక్షన్ హాల్ కు ఎమ్మెల్యే సునీల్ కుమార్ శంకుస్థావన చేశారు . గూడూరు పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దాతల సహకారంతో కారంతో మినీ కళ్యాణ మండపం నిర్మించనున్నారు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు ఎమ్మెల్యే శిలా పలకాన్ని ఆవిష్కరించారు సునీల్ కుమార్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మినీ కళ్యాణ మండపం నిర్మించడం అభినందనీయమని అన్నారు అభివృద్ధికి కష్టపడి పనిచేసే వ్యక్తులను కమిటీ సభ్యులుగా వేశామని శ్రీ కంటి రామ్మోహన్ రావు గతంలో చైర్మన్ గ దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని దాతలకు గూడూరులో కొదవలేదని రాబోయే రోజుల్లో దేవాలయాలు ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు క్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ కంటి రామ్మోహన్ రావు,ఈవో రవికృష్ణ,నాయకులు శ్రీనివాసులు ,సోమిశెట్టి చెంచురామయ్య ,వెంకటసుబ్బయ్య, అమరయ్య నాయుడు ,ఉమా శంకర్ ,సుబ్బయ్య ,తదితరులు పాల్గొన్నారు.





# కార్మిక లోకానికి అడ్డాగా నవ్యాంధ్ర.. పేదల సేవలో కూటమి ప్రభుత్వం

**పమిడిముక్కల వేదికగా మే డే వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు**

**రాష్ట్రవ్యాప్తంగా 15 చోట్ల అత్యాధునిక లేబర్ అడ్డా ల ఏర్పాటుకు ప్రకటన**

**కార్మిక సంక్షేమ పథకాలకు పునర్జీవం**

**..శ్రమ శక్తి పురస్కారాల ప్రదానం**

**డిసెంబర్ నాటికి బందరు పోర్టు పూర్తి**

**..2027 నాటికి పోలవరం లక్ష్యం**






ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, పేదల సేవలో అంకితభావంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మే డే సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన ప్రజా వేదిక సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులకు, యాజమాన్యాలకు శ్రమ శక్తి పురస్కారాలను అందజేసి సత్కరించారు. కార్మికుల కోసం లేబర్ అడ్డాలుకార్మికులు ఎండకు, వానకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా 15 నగరాల్లో అత్యాధునిక వసతులతో లేబర్ అడ్డాలను నిర్మిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇవి కేవలం విశ్రాంతి కేంద్రాలు మాత్రమే కాకుండా, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారుతాయని, పని లేని సమయంలో కార్మికులకు నైపుణ్య శిక్షణ



ఇచ్చి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.సంక్షేమ పథకాల వెల్లువకార్మికుల కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రకటించిన కీలక ప్రయోజనాలు వివాహ కానుక కార్మికుడికి లేదా అతని కుమార్తె వివాహానికి రూ. 25,000 ఆర్థిక సాయం.ప్రసూతి సాయం కార్మికుడి భార్య లేదా కుమార్తెకు సంతానం కలిగితే రూ. 20,000 సాయం. సాధారణ మరణానికి రూ. 60,000, అంత్యక్రియలకు రూ. 20,000 తక్షణ సాయం.ఆరోగ్యం: అచ్యుతాపురం, గుంటూరు, శ్రీసిటీ, కర్నూలు మరియు అమరావతిలో కొత్త ఈఎస్ఐ (ESI) ఆసుపత్రుల నిర్మాణం.రాష్ట్ర పునర్నిర్మాణం కోసం తాము రేయింబవళ్లు శ్రమిస్తున్నామని చెబుతూ అభివృద్ధి పనులపై సీఎం స్పష్టతనిచ్చారుబందరు పోర్టు డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభిస్తాం.పోలవరం గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ 2027 పుష్కరాల నాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.పెన్షన్లు 62.47 లక్షల మందికి ప్రతీ నెలా రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిచాం. పెట్టుబడులు గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏపీకి రావడం శుభపరిణామం.విపక్షంపై విమర్శలువైసీపీది నేర ప్రవృత్తి అని, గత ఐదేళ్లలో వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని సీఎం మండిపడ్డారు. ప్రజావేదికను కూల్చడం ద్వారా విధ్వంసానికి తెరలేపిన గొడ్డలి పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ముందుకు వెళ్తోంది అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల కోసం లోకేష్, పంచాయతీల కోసం పవన్ కళ్యాణ్ అద్భుతమైన సంస్కరణలు తెచ్చారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి మరియు పెద్ద సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన



బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్" లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే వెళ్లి స్వయంగా అందజేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.ప్రజల మంచి కోసం ఎప్పుడూ ఆలోచించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమాన్ని నిరంతర ప్రక్రియగా మార్చారు. ఆయన ప్రణాళికల ఫలితంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు చేరుతున్నాయి.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



ప్రజాభూమి పెడన

పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కల గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో' అనే కార్య క్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చంద్ర బాబు నాయుడు ని హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.

## కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:పర్చూరి

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి



అవనిగడ్డ సెంటర్ లోని, అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న ప్రభురామ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన మే డే వేడుకలలో, యూనియన్ అధ్యక్షులు పర్చూరి దుర్గాప్రసాద్ పాల్గొని, కార్మిక కర్షక ఐక్యత జెండా ను ఆవిష్కరించారు..అనంతరం ప్రసం గిస్తూ.. ప్రపంచ గమనాన్ని మార్చే శక్తి మీ శ్రమకు ఉందిని, సమాజ నిర్మా ణంలో మీ పాత్ర వెలకట్టలేనిదని, మీ కష్టానికి తగిన ప్రతిఫలం, గౌరవం దక్కాలని కోరుకుంటూ, అందరికీ కార్మిక దినోత్సవ శుభా<కాంక్షలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కొల్లూరి వెంకటేశ్వరావు , యాసం చిట్టి బాబు, కంచెర్ల ఆనంద్,కొల్లూరి వాసు,చెన్ను బాబురావు, కూటమి నాయకులు గుడివాక శివరాం, చందన నరసింహ, ఆంజనేయులు, బడే సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీరుస్తున్న పేర్ని కిట్టు ఫ్రెండ్స్ సర్కిల్

మచిలీపట్నంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ

పేర్ని నాని నివాసం సమీపంలో చలివేంద్రం ఏర్పాటు




మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి

ఎండలు మండుతున్న వేళ మచిలీపట్నం వచ్చే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు పేర్ని కిట్టు ఫ్రెండ్స్ సర్కిల్ అండగా నిలుస్తోంది. మాజీ మంత్రి పేర్ని నాని నివాసానికి సమీపంలో ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు ప్రత్యేకంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రతిరోజూ అనేక మందికి మజ్జిగ పంపిణీ చేస్తూ తమ ఉదారతను చాటుకుంటున్నారు.నిరంతర సేవ - నిరుపేదలకు ఊరటజిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రయాణికులు ఎండ తీవ్రతతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు పేర్ని కిట్టు మిత్ర బృందం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేవలం మంచినీరు మాత్రమే కాకుండా, శరీరానికి చలవనిచ్చే మజ్జిగను పంపిణీ చేస్తుండటంతో బాటసారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సేవలో ముందుండే ఫ్రెండ్స్ సర్కిల్చలివేంద్రం వద్ద సభ్యులు అందుబాటులో ఉండి ప్రయాణికులకు మజ్జిగ అందిస్తున్నారు.పేర్ని నాని రాజకీయ వారసుడిగా పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) సారథ్యంలో సాగుతున్న ఈ సేవా కార్యక్రమాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యా యి. ఎండలు తగ్గుముఖం పట్టే వరకు ఈ పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను గుర్తించి, సకాలంలో స్పందిస్తున్న పేర్ని కిట్టు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## గుడ్లవల్లేరులో అత్యాధునిక కంటి వైద్య సేవలు

ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

గుడ్లవల్లేరు/ప్రజాభూమి ప్రతినిధి



కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మం డల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి సెంటర్‌ను జాతికి అంకితం చేసిన అనంతరం, ఆయన అక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను, వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, అంతర్జాతీయ స్థాయి కంటి వైద్యం అందుబాటులోకి రావాలన్న సంకల్పంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఐ కేర్ సెంటర్‌లోని డయాగ్నోస్టిక్ సెంటర్, ఆపరేషన్ థియేటర్లు మరియు పేషెంట్ వార్డులను సందర్శించిన ముఖ్యమంత్రి, అక్కడ అందుబాటులో ఉన్న సాంకేతికతపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఇలాంటి కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలను తీసుకువచ్చిన ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని సీఎం ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.పేదవారికి సైతం అత్యాధునిక వైద్యం అందాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ గుడ్లవల్లేరులో ఏర్పాటు కావడం ఈ ప్రాంత ప్రజలకు ఒక వరం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా కలెక్టర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ఎల్వీ ప్రసాద్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సెంటర్ అందుబాటులోకి రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రికి పమిడిముక్కలలో ఘన స్వాగతం

**హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురు వారం ఉదయం కృష్ణా జిల్లా పమిడిముక్కల మండల పర్యటనకు విచ్చేయగా, హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ప్రజాప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్య అతిథుల రాక ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర కార్మిక, కర్మా గారాలు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి మరి యు జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రముఖంగా ఉన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు పల వురు కీలక నేతలు, అధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి.శాసనసభ్యులు: వర్ల కుమార రాజా (పామర్రు), మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ), బోడే ప్రసాద్ (పెనమలూరు), వెనిగండ్ల రాము (గుడివాడ), యార్లగడ్డ వెంకటరావు (గన్నవరం), కాగిత వెంకటరావు (పెడన).నామినేటెడ్ పదవుల నేతలు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి.ప్రభుత్వ అధికారులు ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ట్రైనీ కలెక్టర్ నమ్రత అగర్వాల్.విశేషం మాజీ ఉప సభాపతి బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ తదితర నేతలు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.భారీ బందోబస్తు ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి చంద్రబాబు నాయుడుకు జైజైలు పలికారు.



## ఆత్మీయ పలకరింపుతో ఎన్టీఆర్ భరోసా

**సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ**

**జిల్లాలో 2,26,396 మంది లబ్ధిదారులకు రూ. 98.52 కోట్ల పంపిణీ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ విజయవాడ గ్రామీణ గొల్లపూడి, ఇబ్రహీం పట్నం మండలం గుంటుపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు ఇతర అర్హులైన వర్గాల సంక్షేమం కోసం పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి నెలా సమయానికి పెన్షన్లు అందించడం ద్వారా వారి జీవనోపాధికి, సామాజిక భద్రతకు భరోసా కల్పించడం ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,26,396 మంది లబ్ధిదారులకు రూ. 98.52 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేసి నట్లు తెలిపారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు పరిధిలో ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం వల్ల లబ్ధిదా రులు సౌకర్యంగా సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా, అవినీతి రహితంగా అమలు కావడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్టణం అభివృద్ధికి బాలశౌరి బ్లూప్రింట్

**పామర్రు ప్రజావేదికలో ఎంపీ కీలక ప్రతిపాదనలు**

**సీఎం చంద్రబాబు సానుకూలత**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి పలు కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందు ఉంచారు. పమిడిముక్కలలో నిర్వహించిన పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని కోరారు.ఎంపీ బాలశౌరి ప్రతిపాదించిన ప్రధానాంశాలుఎయిమ్స్(AIIMS )సాటిలైట్ సెంటర్ మంగళగిరి ఎయిమ్స్ తరహాలోనే పామర్రు ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ఇక్కడ ఒక ఎయిమ్స్ (AIIMS)సాటిలైట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

దీని కోసం దాదాపు 2 ఎకరాల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ, కేంద్ర మంత్రి జె.పి. నడ్డాతో ఈ విషయంపై చర్చించాలని ముఖ్యమంత్రిని కోరారు. కే ఎల్ ఎఫ్ బి రహదారి పునర్నిర్మాణం కృష్ణా నది వరద ఉధృతిని తట్టుకునేలా (సుమారు 15 లక్షల క్యూసెక్కులు), శిథిలావస్థకు చేరిన కృష్ణా లెఫ్ట్ ఫ్లడ్ బ్యాంక్ (KLFB) రహదారిని పటిష్టంగా నిర్మించాలని కోరారు.జల్ జీవన్ మిషన్ ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రతి ఇంటికీ సురక్షిత త్రాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ పనుల వేగవంతానికి సహకరించాలని కోరారు.రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయం. ఈ ప్రాజెక్టులు పూర్తయితే మచిలీపట్టణం ముఖ చిత్రం మారిపోతుందిఎంపీ బాలశౌరి ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాను కూలంగా స్పందించారు. ఎయిమ్స్ సాటిలైట్ సెంటర్ మరియు కరకట్ట రహదారి నిర్మాణ అంశాలకు ప్రాధాన్యతనిస్తామని, ప్రజల సంక్షేమం దృష్ట్యా వీటిని త్వరితగతిన ఆచరణలోకి తీసుకువస్తామని వేదికపైనే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎంపీ బాలశౌరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్తును అంచనా వేస్తూ నైపుణ్యాలకు పదును పెట్టాలి




**కృష్ణ యూనివర్సిటీ సాఫల్య దినోత్సవం లో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ విజయ భాస్కరరావు**

**తల్లిదండ్రుల చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత**

**ఇంజనీరింగ్, ఫార్మసీలో 100% ప్లేస్‌మెంట్స్ సాధించడం హర్షణీయం**

**కృష్ణా విశ్వవిద్యాలయంలో అట్టహాసంగా అచీవర్స్ డే**



కృష్ణా విశ్వవిద్యాలయం ప్రజాభూమి రూరల్

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు భవిష్యత్తును ముందుగానే అంచనా వేస్తూ తమ వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కృష్ణా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థుల కోసం నిర్వహించిన సాఫల్య దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఉద్యోగంతోనే కుటుంబానికి వెన్నుదన్నుకేవలం డిగ్రీ పట్టా పట్టుకుని బయటకు వెళ్లడం కాకుండా, చేతిలో ఉద్యోగ నియామక పత్రంతో క్యాంపస్ నుంచి నిష్క్రమించడం విద్యార్థి జీవితంలో గొప్ప విజయమని విజయభాస్కరరావు పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం లేకపోతే ఎదురయ్యే సవాళ్లను వివరిస్తూ, నియామకాలు సాధించిన విద్యార్థులు తమ కుటుంబాలకు ఆర్థికంగా కొండంత అండగా నిలుస్తారని కొనియాడారు.అమ్మనాన్నల చేతుల మీదుగా ఆఫర్ లెటర్లుఈ కార్యక్రమం ఒక మధుర ఘట్టానికి వేదికైంది. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులను వర్సిటీ ప్రత్యేకంగా ఆహ్వానించింది. తమ బిడ్డలు కష్టపడి సాధించిన నియామక పత్రాలను స్వయంగా తల్లిదండ్రులే వారి చేతులకు అందించారు. ఈ క్రమంలో పలువురు తల్లిదండ్రుల కళ్లలో ఆనందబాష్పాలు రాలడం అందరినీ కదిలించింది.శిక్షణే విజయ రహస్యం ఉపకులపతి ఆచార్య కె. రాంజీవర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ.. డిగ్రీతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు నేడు అత్యంత కీలకమన్నారు. అందుకే చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఫలితంగానే నేడు ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగాల్లో 100% ఉద్యోగ అవకాశాలు లభించాయని సగర్వంగా ప్రకటించారు.ప్లేస్‌మెంట్స్ వివరాలువర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య వై.కే. సుందర కృష్ణ మాట్లాడుతూ..CSE విభాగం: 134 మందిECE విభాగం: 57 మందిఫార్మసీ విభాగం: 105 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష మాట్లాడుతూ.. కృష్ణా వర్సిటీని దేశంలోని అగ్రశ్రేణి యూనివర్సిటీల సరసన నిలబెట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.వి. నాగరాజు, ఫార్మసీ ప్రిన్సిపల్ పి. రాంబాబు, ప్లేస్‌మెంట్ ఇన్చార్జ్‌లు కె.జి. వెంకటకృష్ణ, . అలీమీర్జా, హనుమంతరావు మరియు బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



అర్జీలు స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు..

ప్రజా భూమి నందిగామ :

నందిగామ పట్టణం కాకాని నగర వారి కార్యాలయంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గారికి నేరుగా వివరించారు.ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీ పత్రాలను స్వీకరించిన సౌమ్య , ప్రతి సమస్యను శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677

## హైకోర్ట్ జడ్జి సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డిని స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ మర్యాదపూర్వకంగా కలిసారు.

## తుని మున్సిపాలిటీలో 'ఎస్. అన్నవరం' విలీనం వద్దు!..

- గ్రామసభలో ముక్తకంఠంతో చాటిన ప్రజలు
- పన్నుల భారం, సౌకర్యాల విఘాతంపై ఆందోళన
- ఎమ్మెల్యే యనమల దివ్యను కలవనున్న గ్రామ పెద్దలు

ప్రజాభూమి ప్రతినిధి–తుని

తుని మున్సిపాలిటీలో ఎస్. అన్నవరం పంచాయతీని విలీనం చేయాలనే ప్రతిపాదనపై స్థానికులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని గ్రామ పెద్దలు హెచ్చరించారు. శుక్రవారం ఎస్. అన్నవరం గ్రామంలోని రామాలయం వద్ద ఎంపీడీవో మరిడియ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు తెలియజేశారు.



పంచాయతీలోని 13 వేల మంది ప్రజలు విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఇది కేవలం కొందరి మాట మాత్రమే కాదని పెద్దలు పేర్కొన్నారు. తరతరాలుగా గ్రామీణ సంస్కృతితో, అన్యోన్యంగా సాగుతున్న తమ జీవనశైలికి మున్సిపల్ విలీనం వల్ల విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో కలిస్తే పన్నులు భారీగా పెరుగుతాయని, ముఖ్యంగా కుటీర, చిన్న తరహా పరిశ్రమలకు నిలయమైన తమ గ్రామంలో ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుంచి పంచాయతీకి పాలకవర్గం లేకపోవడం వల్ల ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను భారీగా కోల్పోయామని, ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాజకీయాలకు అతీతంగా పోరాడతామని గ్రామస్తులు స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్యను కలిసి విలీనం వల్ల కలిగే ఇబ్బందులను వివరించాలని నిర్ణయించారు. అవసరమైతే ఒక జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని ఏర్పాటు చేసి ఆందోళన బాట పడతామని తెలిపారు. అనంతరం విలీనానికి వ్యతిరేకంగా గ్రామ పెద్దలు సంతకాలు చేసిన తీర్మాన పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. గ్రామ ప్రజల మనోభావాలను, వ్యతిరేకతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీవో ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## కాకినాడ-మైసూర్ రైలు సర్వీస్‌ను ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

### త్వరలో కాకినాడ నుండి ముఖ్య నగరాలకు మరిన్ని రైలు సర్వీస్‌లు ఏర్పాటు చేస్తామని వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

రైల్వే శాఖ నూతనం గా ఏర్పాటు చేసిన కాకినాడ – మైసూర్ రెగ్యులర్ ట్రైన్ ను శుక్రవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన మైసూర్‌కు నేరుగా రైలు సౌకర్యం అందుబాటులోకి రావడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ నూతన రైలు సర్వీస్‌తో వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు, యాత్రికులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు . ముఖ్యంగా వ్యాపార, విద్య, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ రైలు దోహదం చేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు



ప్రత్యేక సర్వీస్‌గా నడుస్తున్న ఈ రైలును, ప్రయాణికుల పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రెగ్యులర్ సర్వీస్‌గా మార్చాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని పలు మార్లు కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించి, కాకినాడ–మైసూర్ మధ్య రెగ్యులర్ రైలు సర్వీస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. రైల్వే సౌకర్యాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అమృత్ భారత్ పథకం లో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ, తుని, సామర్లకోట రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేయడం జరిగిందని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కేంద్ర రైల్వే శాఖ పిఠాపురం రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకం






ద్వారా అభివృద్ధి చేయనుందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో కాకినాడ నుండి మరిన్ని రైలు సర్వీసులు, అభివృద్ధి పనులు తీసుకు రావడానికి కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రామిక వర్గ రాజ్యాధికారం కోసం పోరాడుదాం...

- కార్మిక హక్కులుకై ఉద్యమిద్దాం..
- ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కాకినాడలో ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మేడే వేడుకలు శుక్రవారం ఉదయం నుండి ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కాకినాడ సర్కిల్ 1 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్తీక్, లీగల్ అడ్వైజర్స్ లాయ ర్స్ హాజరయ్యారు. భవన నిర్మాణ కార్మిక సంఘాలు, మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో వీర్ కమల్ థియేటర్ వద్ద అన్నవరం అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణలో ఏఐటీయూసీ జెండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మేడే కేకును కట్ చేసి కార్మికులకు పంచడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రావి చెట్టు దగ్గర జరిగిన జెండాను ఏఐటీయూసీ నగర కార్యదర్శిటీ. అన్నవరం ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చాణుక్య చంద్రగుప్త థియేటర్ వద్ద జరిగిన ఏఐటీయూసీ జెండాను తోకల ప్రసాద్ ఆవిష్కరణ చేశారు. జండా ఆవిష్కరణ అనంతరం ప్రదర్శన ప్రారంభమైంది. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ శ్రామిక వర్గ రాజ్యాధికారం కోసం పోరాడదాం అని, కార్మికుల హక్కులు కాలరాస్తే సహించబోమని, కార్మిక చట్టాల అమలకై ఉద్యమిద్దాం అన్నారు. కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్భాటాలతో మేడే వేడుకలు ఘనంగా జరుపుకునే రోజు అని, అలాంటిది కార్మికులపై తుదిబంద మోపెందుకే కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని, మేడేను ఆనందం కన్నా నిరసన దినంగా చేసుకునే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ కోడ్స్ వల్ల 8 గంటల పని విధానా న్ని 10 గంటలు 12 గంటలు పెంచాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కపట నాటకలు ఆడుతున్నారని, కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఉంటే చిత్తశుద్ధి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే



రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను మేడే సందర్భంగా పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం కనీస వేతనం 26 వేల రూపాయలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ ఏ ఎల్ ఓ కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు మార్చి ఒకటో తేదీ నుండి అమలు జరుగుతుందని. భవన నిర్మాణ కార్మికుల గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ పథకాలు పొందాలని, డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, సాధారణ మరణం, మట్టి ఖర్చులు లాంటి పథకాలు అమలు జరుగుతున్నాయని కార్మికులు సద్వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘ ఆధ్వర్యంలో చాణిక్యచంద్రగుప్త థియేటర్ ఎదురుగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ అనంతరం ప్రదర్శనలు జరిగాయి. కాకినాడలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్, శ్రీ రామలింగేశ్వర భవనిర్మాణ కార్మిక సంఘం, షారోన్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏపీఎస్పీ భవన నిర్మాణ కార్మిక సంఘం, తిమ్మాపురం భవనిర్మాణ కార్మిక సంఘం, పోర్టు హమాలీ వర్కర్స్, ఆర్టీసీ, తదితర రంగాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్స్ దుర్గాప్రసాద్, టీ టీ. ముసలయ్య, తదితరులు, యూనియన్ నాయకులు బంగారు రాజేష్, బొబ్బిలి ఈశ్వరరావు, బి స్వామి బాబు, కే మోహన్ రావు, కె.వి రామయ్య, మధు, ఉబా శ్రీనివాస్, వెంకన్న బాబు, రాచ పల్లి ప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – కరప



మే నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. శుక్రవారం కరప మండలం కరప గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న రెడ్డి పోతురాజుకు దివ్యాంగ పింఛను, గాజుల సత్యవేణికి వితంతు పింఛను కింద ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పింఛనుదారులతో మాట్లాడి ప్రతి నెల పింఛన్ అందిస్తున్న విధానాన్ని, ప్రభుత్వం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఆసరా లేనివారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి అందిస్తున్న ఈ ఎన్టీఆర్ భరోసా ఆర్థిక సహాయాన్ని పింఛనుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించా రు. అనంతరం జిల్లా కలెక్టర్ కరప సచివాలయ కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బందితో మాట్లాడి గ్రామ ప్రజలకు అందిస్తున్న వివిధ ప్రభుత్వ సేవలు, పారిశుధ్య కార్యక్రమాలు, సిబ్బంది పనితీరును వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నేటి నుంచి ప్రారంభమైన ఇంటింటా జనగణన నమోదుపై, గృహ మ్యాపింగ్ వివరాలు ఆరా తీశారు.

**సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం కరప గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలో ప్రతి రోజూ ఇంటింటి నుంచి సేకరిస్తున్న తడి, పొడి చెత్త సేకరణ విధానం, సంపద సృష్టి కేంద్రాలకు తరలించే విధానం, వర్మి కంపోస్టు తయారీ, గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాల వివరాలను అధికారులు, గ్రీన్ అంబాసిడర్ లతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ.. ప్రజలు, వివిధ షాపుల నిర్వహించుకుంటున్న వారు రోడ్ల మీద చెత్త వేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తడి, పొడి చెత్తల సేకరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు.

**కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారి డా. సయ్యద్ అఫ్రోజ్ తో మాట్లాడి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఓపి రిజిస్ట్రేషన్ ప్రక్రియను, అందుబాటులో ఉన్న మందులు, వాక్సినేషన్, ప్రసవాల వివరాలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. ఆస్పత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రధానంగా ఆసుపత్రి పరిధిలో ఎటువంటి మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల పట్ల అప్రమత్తతో వ్యవహరించి, నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ వైద్య అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కరప ఎంపీపీ పీ.శ్రీలక్ష్మి, తహసీల్దార్ టీ.దుర్గాప్రసాద్, ఎంపీడీవో జే.శ్రీని వాసు, డిప్యూటీ ఎంపీడీవోలు, సచివాలయం సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి ఆర్ పెన్షన్ పంపిణీలో శ్రీనివాస్ బాబా



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ గైగోలుపాడు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గైగోలుపాడు పాఠశాల చైర్మన్ వాసంశెట్టి గోవింద్ , టీడీపీ నాయకులు కోడి సీతారామయ్య, గుబ్బల రవితేజ, పాలిక వాసు,కోడి సత్తిబాబు, గుబ్బల నాగభూషణమ్మ, మునస నాగేశ్వరరావు, పాలిక సుబ్రమణ్యం, కోడి సతీష్ మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి –వి.ఆర్.పురం

మండలంలోని పలుచోట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు శుక్రవారం కన్నుల పండువగా జరిగాయి. శబరి గోదావరి సంఘమ తీరాన మండల పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామం వద్ద వెలసీయున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాలైన ఏకీది వద్ద ఒకచోట, నడివీధి వద్ద ఒకచోట, దిగువిధీ వద్ద ఒక చోట, అదేవిధంగా గోదావరి నది తీరంలో గల పాత రాజుపేట గ్రామంలో పురాతన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద ఒక చోట, రాజుపేట కాలనీ గ్రామం వద్ద ఒకచోట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు వేకువజాము నుంచి శబరి గోదావరి సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం కొత్త బట్టలు ధరించి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల వద్ద, ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం మంచినీళ్లను ఏర్పాటు చేశారు. అలాగే మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని టెంట్లు కుర్చీలను భక్తులకు ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా పూలతో రంగురంగుల కాగిత అలంకరణలతో కళ్యాణ మండపాలని అలంకరించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్సవ విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అభిజిత్ లగ్నమందు వేద పండితుల మంత్రాచారాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తుల అర్షద్వానాలతో స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండువగా వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేసి, ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

- చంద్రబాబు విజన్, లోకేష్ కృషితోనే సంక్షేమ విప్లవం
- పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కో ఆర్డినేటర్ "పిల్లి"

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ రూరల్

కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని రమణయ్యపేట, గైగోలుపాడు, రాయుడుపాలెం, వలసపాకల, పెనుమర్తి, ఇంద్రపాలెం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పిల్లి అనంతలక్ష్మి, కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం పింఛన్ల పెంపుపై చేసి తన చిత్తశుద్ధిని నిరూపించారని అన్నారు. గతంలో నెలల తరబడి జీతాలు, పెన్షన్ల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని, ఇప్పుడు మాత్రం ప్రతి నెల మొదటి తేదీన పారదర్శకంగా పింఛన్లు,



జీతాలు అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసిన "పిల్లి" దంపతులు... కార్మికుల ఐక్యతను, శ్రమ గౌరవాన్ని చాటిచెప్పే మహత్తర వేడుక మేడే అని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగంలో కార్మికులే ప్రధాన శక్తి అని, దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే అసలైన బలం కార్మిక వర్గమేనని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే శ్రామిక వర్గానికి గౌరవం ఇచ్చిందని, పార్టీ జెండాలో నాగలి, చక్రం, గుడిసె చిహ్నాలను ఎన్టీఆర్ చేర్చారని గుర్తుచేశారు. అందులో చక్రం కార్మికులకు ప్రతీకగా నిలుస్తుందని, శ్రామికుల పక్షాన ఏర్పడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనన్నారు. టీడీపీ ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి తీసుకున్న నిర్ణయాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మైలురాయిలుగా నిలిచాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షాన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, చేతివృత్తిదారులు, కార్మికులు సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారని వివరించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు మరియు లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో నిర్మాణ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టామని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఇసుక, సిమెంటు ధరలు పెరగడంతో నిర్మాణ రంగం తీవ్రంగా దెబ్బతిని లక్షలాది మంది ఉపాధి కోల్పోయారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడకుండా పలు సంక్షేమ పథకాలు అమలు చేశామని, కోటి మంది కార్మికులకు చంద్రన్న బీమా అందించినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణ రావు, క్లస్టర్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వి.ఆర్.పురంలో ఘనంగా మేడే వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా వి.ఆర్.పురం మండలంలో కార్మిక లోకం ఒక్కటైంది. మండలంలోని వాడవాడలా కార్మిక పక్షపాత ఎర్రజెండాలు శుక్రవారం రెపరెపలాడాయి. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో కార్మిక సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని రేకపల్లి, జంక్షన్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు జెండా ఆవిష్కరించారు. సున్నవారిగూడెం, రామవరం, జీడిగుప్ప, శ్రీరామ్ గిరి, చొక్కానపల్లి, ములకనపల్లి కుందులూరు, అడివి వెంకన్నగూడెం, వీర పాపన్న కుంట, తదితర గ్రామాల్లో సిపిఎం సీనియర్



నాయకులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే సిఐటియు యుటిఎఫ్ నాయకులు తమ కార్యాలయాలు గ్రామాల్లో ఎర్రజెండాలను ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యతను, హక్కుల సాధన కోసం ఎందరో త్యాగధనులు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరింత ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, కార్మిక చట్టాలను రక్షించుకోవడం ప్రతి కార్మికుడి బాధ్యతని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, సిపిఎం, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, వడ్లాది రమేష్, మండల నాయకులు పోడియం. శ్రీరామ్మూర్తి, సత్తిబాబు, పండ వెంకటేశ్వర్లు, చీరపు తాత బాబు, పులి బుజ్జి, కమ్మ చిచ్చు సత్యనారాయణ, గుండుపూడి లక్ష్మణరావు, కొండారెడ్డి, ఖాదర్, సిపిఎం సీనియర్ నాయకులు పంకు. శ్రీరామ్మూర్తి సోడి మల్లయ్య, హాజరత్ పులి ధర్మరాజు ఆత్మకూర్ కాంతారావు కుకునూరు నాగరాజు జల్లి సత్యనారాయణ, గొంది ధారయ, వేటగాని సూరి, సిఐటియు, మండల కన్వీనర్ గొర్రె రాజు యుటిఎఫ్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

-జర్నలిస్టు హత్యపై కొత్తపేటలో నిరసన.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కొత్తపేట నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు దారపురెడ్డి సత్యనారాయణ అన్నారు. చిత్తూరు జిల్లా వి.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహనరెడ్డిని హత్య చేసి, ప్రజాశక్తి విలేకరి సుబ్రహ్మణ్యంపై దాడి చేసి గాయపరిచిన ఘటనను నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం కొత్తపేటలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నిరసన తెలిపారు. ఆంధ్రజ్యోతి విలేకరిని కిరాతకంగా నరికి చంపడాన్ని ఖండించారు. భాదిత జర్నలిస్టు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమన్నారు. అనంతరం కొత్తపేట సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ సుంకర మురళీమోహన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

## విధి నిర్వహణలో నిబద్ధత అవసరం.

డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు ఎన్నారై డాక్టర్ నాగేంద్ర.

గొల్లపాలెంలో వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

సమాజంలో ప్రధానపాత్ర పోషించే నాలుగో స్తంభవంగా పిలవడే పాత్రికేయులు విధినిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు, జనసేన యువనేత, డాక్టర్ దేగల నాగేంద్ర సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం గొల్లపాలెం శివాలయం ప్రాంగణంలో శుక్రవారం కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నారై డాక్టర్ దేగల నాగేంద్ర ప్రధాన అతిథిగా హాజరై, తన ఆధ్వర్యంలో సభ్యులతో ప్రమాణ పత్రం (రి.నెం: 101/2026) చదివించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆలయ ప్రాంగణంలో సమిష్టిగా ప్రమాణ స్వీకారం పత్రాన్ని చదివి విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సభ్యులందరినీ డాక్టర్ నాగేంద్ర శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా ప్రధాన అతిధి ఎన్నారై నాగేంద్ర మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన సేవా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం అవుతానని, ఎలాంటి సమస్య వచ్చినా యూనియన్ సభ్యులకు అండగా ఉంటానని డాక్టర్ నాగేంద్ర భరోసా ఇచ్చారు. అలాగే తాను స్థాపించిన డిఎన్ఎఫ్ సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటూ పత్రిక సోదరులు చేస్తున్న ప్రచారానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వీరవల్లి గణపతి, జనరల్ సెక్రటరీ దడాల ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ అనసూరి శ్రీనివాస్, ట్రెజరర్ కేసన గంగరాజు, జాయింట్ సెక్రటరీ తోట శివకృష్ణ, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు అత్తిలి వెంకటరమణ, పోతుల సత్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు డాక్టర్ దేగల నాగేంద్రకు యూనియన్ సభ్యులు ఘన స్వాగతం పలికి, అనంతరం సాలువతో సత్కరించారు.

### తుఫానులు, ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు

# ముందస్తు ప్రణాళిక ప్రకారం సన్నద్ధం కావాలి

- విపత్తుల అనంతరం ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాలి..
- ప్రాణ, ఆస్తి నష్టం చోటు చేసుకోకూడదనే లక్ష్యంతో తుఫానులు, విపత్తుల సమయలలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లాలో తుఫానులు, వరదలు ఇతర ప్రకృతి విపత్తులు సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా అప్రమత్తంగా ఉండడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన సహాయం చర్యలు చేపట్టేందుకు అధికారులు పూర్తి సన్నద్ధతతో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో తుఫానులు, వరదలు ఇతర విపత్తులు సమయంలో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రెవెన్యూ, అగ్నిమాపక, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, పౌరసరఫరాలు, విద్యుత్తు, రోడ్డు భవనాలు, వైద్య ఆరోగ్యం, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని మండలాల తహశీల్దార్లు ఎంపీడీవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. జిల్లాలో తుఫానులు ఇతర ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశాల దృష్ట్యా చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, అలాగే విపత్తుల అనంతరం పునరుద్ధరణ చర్యలపై జిల్లా కలెక్టర్.. సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. తుఫానులు, వరదల, విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో ముందస్తు ప్రణాళికలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాముఖ్యంగా విపత్తుల సమయంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో తుఫానులు, వరదలు ఇతర విపత్తులకు లోనయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలన్నారు. తుఫాను హెచ్చరికలు వెలువడిన వెంటనే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తుఫాను సెంటర్లులో అవసరమైన ఏర్పాట్లు



ముందుగానే చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ తాగునీరు, విద్యు, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. తుఫాను కేంద్రాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి, ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింత లను ముందుగానే గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

తుఫానులు, విపత్తులు సంభవించిన అనంతరం చేపట్టవలసిన సహాయక చర్యలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోడ్లు, విద్యుత్తు, తాగునీరు వ్యవస్థలను వెంటనే పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమాచార వ్యవస్థలైన టెలికమ్యూనికేషన్, తెగిపోయిన రోడ్లు, పడిపోయిన విద్యుత్తు స్తంభాలను యుద్ధ ప్రాతిపదికన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రెస్క్యూ బృందాలు, అవసరమైన యంత్ర సామగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా అవసరమైన బందోబస్తు శాంతిభద్రతలకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విపత్తుల ప్రభావాన్ని ఘనంగా తగ్గించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. తుఫానులు, విపత్తుల సందర్భంలో జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తతో వ్యవహరించి అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. టి. తిప్పే నాయక్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, ఎన్. శ్రీధర్, అగ్నిమాపక అధికారి సుబ్బారావు; కాకినాడ నగరపలక సంస్థ పతనపు కమిషనర్ కేపీ సుధాకర్, పౌరసర ప్రగసంస్థల జిల్లా మేనేజర్ ఎం. దేవులా నాయక్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జీ. ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ఈ జీ. కాంతు, వైద్య ఆరోగ్య, పోలీస్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం ఘనంగా కార్మిక దినోత్సవం వేడుకలు

- కార్మిక శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి -కొత్తపేట

కార్మికుల హక్కులు, శ్రేయస్సు కోసం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే మే డే ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మే డే సందర్భంగా రావులపాలెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కార్మికుల కష్టాలను గుర్తించి వారి హక్కుల కోసం పోరాడే రోజు మే డే అని పేర్కొన్నారు. కార్మికులకు భద్రత, భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం పలు



సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 88 లక్షల అసంఘటిత కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం రూ.615 కోట్లతో పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్లు, సామాజిక భద్రతా పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు కార్మికులకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇతర వైపు గత ప్రభుత్వ కాలంలో కార్మికులకు అందించిన పలు సంక్షేమ పథకాలు రద్దయ్యాయని విమర్శించారు. కార్మికుల మరణం, పిల్లల విద్య, వివాహాలు, మహిళల ప్రసూతి వంటి సందర్భాల్లో అందించే ఆర్థిక సహాయాలను నిలిపివేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకంగా సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో రావులపాలెంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమల స్థాపన వంటి కార్యక్రమాలు కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంచుతున్నాయని చెప్పారు. కార్మికుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే సుమారు 25 వేల మంది కార్మికులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం గురించి అవగాహన పెంపొందించుకుని కార్మికులు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## శ్రీ శోభనాచలంలో నరసింహ స్వామి జయంతోత్సవాలు ఘనంగా ముగింపు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీ నరసింహ స్వామి వారి జయంతోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. శ్రీ శోభనాచల గట్టుపై ఉన్న ఎగువ సన్నిధి మరియు దిగువ సన్నిధుల్లో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభూ శ్రీ వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి పంచామృత స్నపన, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విశేష అలంకరణ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం నరసింహ మూలమంత్ర హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల వివరాలను ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంతకృష్ణ తెలిపారు. మొత్తం ఉత్సవాలు ఆలయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. సాయి పర్యవేక్షణలో సక్రమంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

# కార్మికుల సంక్షేమం, భద్రత కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- మంత్రి సుభాష్ తండ్రి సత్యం.
- భారీ ర్యాలీతో కార్మికుల ఐక్యత ప్రదర్శన

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రాపురం

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక రాజగోపాల్ సెంటర్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణ ప్రజల్లో విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడతూ కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.

ఉచిత బస్సు పథకం వల్ల ఆటో కార్మికులకు కొంత ఇబ్బంది కలిగిన విషయం వాస్తవమేనని, ప్రస్తుతం ఆటో కార్మికులకు ఇస్తున్న వార్షిక 15,000 సాయం మొత్తాన్ని పెంచేలా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. నిరుపేద కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, ప్రభుత్వ రుణాలు, టిడ్కో గృహాలు, కొత్త పింఛన్లు అందించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత నిర్మించిన ఆటో యూనియన్ కార్మికుల కోసం నిర్మించిన షెల్టర్‌ను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఈ భవనం కార్మికులకు విశ్రాంతి స్థలంగా ఉపయోగపడుతుందని



తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సత్యం, అక్కల రిశ్వంత్ రాయ్ లు ప్రారంభించి వారి చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం కార్మికుల జెండాను ఆవిష్కరించారు.

### మరణించిన కార్మికుని కుటుంబానికి 1.10 లక్షల ఆర్థిక సహాయం

ఇటీవల అకాల మరణం చెందిన ఆటో కార్మికుడు బొట్టా దుర్గాప్రసాద్ కుటుంబానికికార్మిక సంఘాల ద్వారా సమకూర్చిన లక్ష రూపాయలు తోపాటు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నుండి మరో 10 వేలు కలిపి మొత్తం లక్షా పదివేల రూపాయలు అందజేశారు. ఈ మొత్తాన్ని మృతి చెందిన కార్మికుని భార్య కనక హారికకు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందించారు.

అలాగే మే డే పురస్కరించుకుని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులను పూలమాలలు, దుస్సాలతో ఘనంగా సత్కరించి, నూతన వస్త్రాలు బహూకరించారు. కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ కార్మికులంతా ఈ-శ్రమ్ కార్డులు పొందాలని, కార్మిక చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి కష్టపడే కార్మికులే అసలైన బలమని, కార్మికుల కష్టం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని, నిర్మాణ, పరిశ్రమ, వ్యవసాయ, అన్ని రంగాల్లో కార్మికుల పాత్ర కీలకం అన్నారు. వచ్చే జూన్ నుంచి 20 లక్షల మందికి సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులతో పాటు అనేక మంది పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెరిట్ విద్యార్థినికి కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత సతీష్ పదివేలు ప్రోత్సాహం.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.



రామచంద్రపురం ముచ్చుమిల్లికి చెందిన పలివెల ప్రియాంక రత్నంపేట మున్సిపల్ హైస్కూల్ లో చదువుతూ 2025-26 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 581 మార్కులు సాధించినందుకు కెవిఆర్ హాస్పిటల్ అధినేత సతీష్ కోట 10 వేల రూపాయలు ప్రోత్సాహ బహుమతి ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఆ బహుమతిని కెవిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోట సతీష్ చేతుల మీదుగా టెన్త్ మెరిట్ విద్యార్థిని ప్రియాంకకు స్వయంగా అందచేశారు.

## సింగపూర్ విద్యా,వైజ్ఞానిక పర్యటనకు బుట్టాయిగూడెం హై స్కూల్ ప్లస్ అధ్యాపకుడు గంగాధర్.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



సింగపూర్ లో జరగనున్న విద్యా వైజ్ఞానిక పర్యటనకు బుట్టాయగూడెం హై స్కూల్ ప్లస్ కు చెందిన జువాలజీ అధ్యాపకుడు గుర్రం గంగాధర రావు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోర్స సుబ్బలక్ష్మి తెలిపారు. స్థానిక పత్రికలకు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సింగపూర్ విద్యా ,వైజ్ఞానిక పర్యాటనకు ఈ సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన కొంతమందిని ఎంపిక చేసి పంపించటం జరుగుతుందని చెప్పారు. ఈ బృందం ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు సింగపూర్ విద్యా వ్యవస్థను పరిశీలించి, దాని నుండి మన విద్యా వ్యవస్థ మెరుగుదలకు సూచనలు అందిస్తారని అన్నారు. ఏలూరు జిల్లా నుండి ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గుర్రం గంగాధర రావు సింగపూర్ పర్యటనకుఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. జువాలజీ అధ్యాపకుడు గుర్రం గంగాధరరావు పాఠ్య పుస్తక రచయితగా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా కూడా సేవలు అందించారని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా , స్కౌట్ అండ్ గైడ్ జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్, జన విజ్ఞాన వేదిక సభ్యుడిగా తన సేవలను అందించడం గమనార్హం అన్నారు. గంగాధర రావును జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ, కొయ్యలగూడెం ఉప విద్యాశాఖాధికారి రామన్న దొర, బుట్టాయిగూడెం హై స్కూల్ ప్లస్ సిబ్బంది, తదితరులు అభినందించారు.